# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 01, ఏప్రిల్ 2023 16 పేజీలు




2లో...

## సీపీఆర్ చేయడం వలన ప్రాణాలను కాపాడిన వారం అవుతాం

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 32

సహర్

ఉ॥ 04 : 45



## పోషకాల బియ్యం పంపిణీకి.. చర్యలు

**ఏప్రిల్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా అమలు**

**బియ్యంలో పోషకాలు మిళితం**

ఏప్రిల్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా పోషకాల బియ్యాన్ని పంపిణీ చేసేందుకు రాష్ట్ర పౌరసరఫరాల అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పోషకాల బియ్యాన్ని నేరుగా గోదాముల నుండి డీలర్లు తీసుకుని ప్రజలకు అందజేయనున్నారు. పోషకాలను మిళి తం చేసి బలవర్ధక బియ్యం(పోర్టిఫైడ్) కార్డుదారులకు అందించనున్నారు. ప్రభు త్వంపై అదనపు భారం పడుతున్నప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా ఒకవైపు కేంద్ర ప్రభు త్వం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నాయి.

నడిగూడెం, ప్రభాతవార్త

దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారికి నిత్యవసర వస్తువుల పంపిణీ నిమిత్తం ప్రజా పంపిణీ వ్యవస్థను(పిడిఎస్) ప్రవేశపెట్టారు. గ్రామాల్లో ఎంతో మంది పేదలు ఉన్నారు. దేశవ్యాప్తంగా దారిద్ర్యరేఖకు దిగువన 40 శాతం మంది పేదలు ఉండడంతో వారి సంక్షేమం దృష్ట్యా ప్రజా పంపిణీ వ్యవస్థను ప్రారంభించారు. 1960లో తీవ్రమైన ఆహార కొరత నుండి ప్రజా పంపిణీ వ్యవస్థ ఉద్భవించింది. ఆహార ధాన్యాల ధరల పెరుగుదల, నియంత్రణకు, పట్టణ, గ్రామీణ వినియోగదారులకు ఆహార ప్రాధాన్యతను నిర్ధారించేందుకు పిడిఎస్ తోడ్పడుతుంది. హరిత విప్లవం తరువాత జాతీయ వ్యవసాయ ఉత్పత్తి పెరిగినందున 1970 - 80 మధ్య కాలంలో గిరిజన ప్రాంతాలు పేదరికం ఎక్కువగా ఉన్న ప్రాంతాలకు ప్రజా పంపిణీ వ్యవస్థను

2 లో..







## హైవేపై దొంగల.. హల్‌చల్

**రాత్రివేళలో ప్రయాణించేవారే టార్గెట్**

**సెల్‌ఫోన్, నగదు, ఆభరణాలు దోచుకుంటున్న వైనం**

**గ్రామాల కూడళ్లలో దొంగల మకాం**

**పోలీస్‌పై దాడి జరిగినా చర్యలు శూన్యం**

చింతపల్లి, ప్రభాతవార్త : చింతపల్లి మండలంలో గత కొంత కాలంగా దారి దోపిడీ దొంగలు హల్చల్ చేస్తున్నారు. నాగార్జున సాగర్ హైద్రాబాద్ హైవేపై గల గ్రామాల కూడళ్లను టార్గెట్‌గా చేసుకుని దారిదోపిడీకి పాల్పడుతున్నారు. మదనాపురం, గొల్లపల్లి ప్రశాంతపురితండా, విరాట్‌నగర్ కూడళ్లలో ఒక మహిళ ఒంటరిగా లిఫ్టు అడుగుతుంది. వాహనం ఆపగానే ఐదుగురు వ్యక్తులు ఒక్కసారిగా వాహనదారుడిపై దాడి చేసి సెల్‌ఫోన్, నగదు, ఆభరణాలు అపహరించుకుని పారిపోతారు.

2లో...

నూతన మార్కెట్ ఛైర్మన్ నాగండ్ల శ్రీధర్‌ను అభినందిస్తున్న ఎమ్మెల్యే



2లో...

## ఎమ్మెల్యేను కాను.. సేవకుడిని

**ప్రజల ఆశీర్వాదమే మాబలం**

**అభివృద్ధే మా మంత్రం**

**పదవులు శాశ్వతం కాదు చేసిన పనులే శాశ్వతం**

**హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి**

నేరేడుచర్ల మార్చి 31 ప్రభాతవార్త

పదవులు శాశ్వతం కాదని చేసిన అభివృద్ధి పనులే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోతాయని ప్రజల అందించే ఆశిర్వాదమే మా బలమని... అభివృద్ధే మా మంత్రంగా ప్రజలతో మమేకమై పనిచేస్తు

## సెల్‌ఫోన్‌తో విద్యుత్ మీటర్ రీడింగ్

**సిబ్బంది వచ్చేవరకు ఎదురుచూడాల్సిన అవసరం లేదు**

**టిఎస్ఎస్‌పిడిసిఎల్ యాప్ ద్వారా బిల్లు చెల్లించే సదుపాయం**

ప్రభాతవార్త- నల్లగొండ

సాంకేతిక వినియోగం పెరిగిన నేపథ్యంలో ఆయా శాఖల సేవల్లో సమూల మార్పులు వస్తున్నాయి. ప్రత్యేక యాప్‌ల ద్వారా క్షణాల్లో సేవలు, పనులు చేసుకోవచ్చు. ఇంటి విద్యుత్ మీటరు రీడింగ్ తీసుకోవచ్చు. ఈ అవకాశం ఆశాఖ కల్పిస్తుంది. బిల్ ఇచ్చేందుకు సిబ్బంది రావాల్సిన పనిలేదు. ప్రతినెలా మీ సెల్‌ఫోన్‌తో మీరే మీటర్ రీడింగ్‌ని స్కాన్ చేసి బిల్లు తీసుకునే



2లో...

## ఆరోగ్య మహిళతో సంపూర్ణ ఆరోగ్యం

**కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి**

వేములపల్లి, మార్చి 31 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలోని మహిళలకు సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచేస్తున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డ అన్నారు. శుక్రవారం వేములపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆస్పత్రి పరిసరాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన మహిళా ఆరోగ్య

2లో...



## పోషకాల బియ్యం పంపిణీకి చర్యలు

**(మొదటి పేజీ తరువాయి..)**

విస్తరించారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలందరికీ తెల్లరేషన్ కార్డులు జారీ చేసి నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నారు. రాష్ట్రంలో గతంలో బియ్యంతో పాటు పామాయిల్, కిరోసిన్, పంచదార, గోధుమలు తదితర నిత్యావసర వస్తువులు అందజేశారు. ప్రస్తుతం బియ్యానికే పరిమితమైంది. ప్రతి నెలా తెల్లరేషన్ కార్డులు కలిగిన వినియోగదారులు బియ య్యం మాత్రమే తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో రేషన్‌కార్డుదారులకు పోషకాల బియ్యం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. పోషక లోపాలను అధిగమించేందుకు గాను ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా బలవర్ధక బియ్యం సరఫరా చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే దేశంలోని పలు రాష్ట్రాల్లో పోషకాల బియ్యం పంపిణీ అమలు జరుగుతుంది. ఏప్రిల్ నుండి రాష్ట్ర వ్యాప్తంగా పోషకాల బియ్యాన్ని పంపిణీ చేసేందుకు రాష్ట్ర పౌరసరఫరాల అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. పోషకాల బియ్యాన్ని నేరుగా గోదాముల నుండి డీలర్లు తీసుకుని ప్రజలకు అందజేయనున్నారు. పోషకాలను మిళితం చేసి బలవర్ధక బియ్యం(పోర్టిఫైడ్) కార్డుదారులకు అందించనున్నారు. ప్రభుత్వంపై అదనపు భారం పడుతున్నప్పటికీ ప్రజల సంక్షేమం దృష్ట్యా ఒకవైపు కేంద్ర ప్రభత్వం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నాయి. 2023 సంవత్సరాన్ని అ ంతర్జాతీయ మిల్లెట్స్ సంవత్సరంగా ప్రకటించారు. పోషక అభియాన్ పేరున పోషక పక్షం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. పోషక లోపాల నివారణకు ఆరోగ్యవంతంగా ఉండేందుకు ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు 15 రోజుల పాటు వివిధ కార్యక్రమాలను చేపడుతున్నారు. పౌష్టికాహార ప్రాధాన్యత రాగులు, సజ్జలు, జొన్నలు, పండ్లు, ఆకుకూరలు తదితర ఆహార అలవాట్లు చేసుకుంటే శరీరంలో పోషకాలు పెరగడంతో పాటు ఆరోగ్యవంతంగా ఉండవచ్చు. పౌష్టికాహారాన్ని తీసుకున్నప్పుడే జీవిత కాలం పెరుగుతుంది. లేని పక్షంలో లైఫ్ టైమ్ తగ్గే అవకాశాలు ఉన్నాయి. మంచి ఆహార అలవాటు్లు మానవుల అభివృద్ధికి తోడ్పతుంది. ఈ నేపథ్యంలోనే 2023 సంవత్సరంలో రేషన్ కార్డులు ఉన్నవారందరికీ పోషకాల బియ్యం సరఫరా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. ఎఫ్‌సిఐకు ఇచ్చే ఉప్పుడు బియ్యంలోనూ పోషకాలను మిళితం చేసి ఇవ్వాలని నిర్ణయించారు. ఐరన్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఎ, జింకు, ఇతర బి కాంప్లెక్స్ విటమిన్లను పలుచటి ముక్కలుగా తయారు చేసి బియ్యంలో తగిన మోతాదులో పలుచటి ముక్కలను కలిపి బలవర్ధక బియ్యంగా తయారు చేస్తారు. మానవుల్లో పోషక లోపాలు తీవ్రమవుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత వ్ం తీసుకున్న నిర్ణయాన్ని రేషన్‌కార్డు కలిగిన వారు స్వాగతిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పోషకాల బియ్యం పంపిణీకి చర్యలు చేపట్టంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇదొక మంచి పరిణామమంటున్నారు.

## హైవేపై దొంగల హల్‌చల్

**(మొదటి పేజీ తరువాయి..)**

నెల రోజుల క్రితం ఓవ్యక్తి బైక్‌పై నాంపల్లి నుండి గొల్లపల్లి మీదుగా చింతపల్లి వస్తుండగా ఓ మహిళ లిఫ్ట్ అడగటంతో,అతను బైక్ ఆపగానే ఒక్క సారిగా అతనిపై నలుగురు వ్యక్తులు దాడి చేసి సెల్‌ఫోన్,నగదు ఎత్తు కెళ్లారు. సదరు వ్యక్తి చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి నెల గడు స్తున్నా ఫలితం లేకపోవడం గమనార్హం.ఈ హైవేపై ఇప్పటికే ఇలాంటి ఘట నలు పదుల సంఖ్యలో జరిగాయని , విషయం బయటికి తెలిస్తే పరువు పో తుందని, పోలీస్‌పై జరిగితేనే చర్యలు లేనప్పుడు తమనెవరు పట్టిం చుకుం టారని ఎవరికివారే గుట్టు చప్పుడు కాకుండా వుంటున్నట్లు తెలుస్తోంది.

**దారి దోపిడి దొంగలు రెచ్చిపోవడానికి కారణామేంటి....**

చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో కొన్నేళ్లుగా సిబ్బంది కొరత వేధిస్తుంది. 27 మంది మాత్రమే ఉన్నారు. కేవలం 12మంది మాత్రమే ఉన్నారు. తక్కువ సిబ్బంది ఉండటంతో వీరంతా రాత్రిపగలు తేడా లేకుండా విధుల్లో ఉండాల్సి వస్తుంది.రాత్రి వేళల్లో డయల్ 100కాల్ చేసిన సమయానికి రెండు,మూడు గంటలకైనా ఘటపా స్థలానికి వచ్చే పరిస్థితి లేదు. రాత్రివేళల్లో స్టేషన్‌లో ముగ్గురు సిబ్బంది మాత్రమే ఉంటారని తెలుస్తోంది. దీనితో హైవేపై పెట్రోలింగ్ చేసే అవకాశంలేదు.ఇదే అదనుగా భావించి దారి దోపిడి ముఠా చింతపల్లి తమకు అడ్డాగా మార్చుకుని యదేచ్ఛగా దారి దోపిడిలకు పాల్పడుతున్నట్టు సమాచారం.

**రాత్రి వేళ్లల్లో బైక్‌పై రావాలంటే భయపడుతున్న ప్రజలు:**

తెలుగు సినిమాను తలదన్నేలా పక్కా ప్లాన్ ప్రకారం వాహనదారులపై దాడి చేసి దోపిడికి పాల్పడతుంటూ మండల ప్రజలు వణికి పోతున్నారు. శాంతి భద్రతలు కాపాడే పోలీస్‌పై దారి దోపిడి జరిగిందని కంప్లైంట్ ఇచ్చినా పట్టించుకునే స్థితిలో పోలీస్ వ్యవస్థ లేకపోవడంతో ఇక ప్రజలకు ఎలా రక్షణ కల్పిస్తారని స్థానిక ప్రజలు మాట్లాడుకుంటున్నారు. రాత్రి సమయంలో హైవేపై పోలీస్ పెట్రోలింగ్ చేయకపోవడంతోనే దారి దోపిడీ దొంగల మూఠా రెచ్చిపోతుందని ఆరోపిస్తున్నారు. వేసవికాలం కావడంతో ఎక్కువ మంది వివిద అవసరాల నిమిత్తం రాత్రి వేళల్లో ప్రయాణాలు చేస్తుంటారు.అలాగే గ్రామాలలో ఇండ్లపైన ఆరుబయట పడుకుంటారు. ఇలాంటి అవకాశాన్ని ఆసరాగా చేసుకుని ఎక్కువగా దోపిడీలు జరిగే అవ కాశం ఉంటుంది. ప్రజల సంరక్షణ , శాంతిభద్రతలు కాపాడే పోలీసుల ను, సిబ్బంది కొరత వేధిస్తోంది.ఈ కారణంగానే ఈ విషయం పోలీసు అధికారుల చెవిప పడినా పట్టించుకునే పరిస్థితి లేదని ప్రజలు వాపోతు న్నారు. ఇప్పటికైనా జిల్లా పోలీస్ అధికారులు స్పందించి చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో సిబ్బందిని కేటాయించి, హైవేపై నిత్యం రాత్రి వేళ్లలో పెట్రోలింగ్ చేస్తూ దారి దోపిడి మూఠా ఆటలు కట్టించి ప్రజలను కాపాడాలని కోరుతున్నారు.

**ఫిర్యాదు అందలేదు : నాంపల్లి సర్కిల్ సిఐ,చింతపల్లి ఎస్ఐ**

ఇప్పటివరకు ఇలాంటి దారి దోపిడిలకు పాల్పడుతున్నట్లు ఏ ఒక్కరి నుండి మాకు ఫిర్యాదు అందలేదు. ఒక వేళ ఏమైనా జరిగి ఉంటే బాధితులు ఎవరైనా వచ్చి ఫిర్యాదు చేస్తే ఖచ్చితంగా దర్యాప్తు చేసి చర్యలు తీసుకుంటాం.ఎక్కడైతే అనుమానిత ప్రదేశాలు వున్నాయో అక్కడ పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తాం.శాంతి భద్రతలకు ఆటంకం కలిగించే ఎవరినైనా ఉపేక్షించేదిలేదు.

## సెల్‌ఫోన్‌తో స్వతహాగా రీడింగ్

**(మొదటి పేజీ తరువాయి..)**

యాప్ అందుబాటులోకి టిఎస్ఎస్‌పిడిసిఎల్ అధికారులు తీసుకొచ్చారు.తాజాగా విద్యుత్ శాఖ 'మీ విద్యుత్తు బిల్లును మీరే ఇంటి నుంచి చెల్లించండి' అనే నినాదంతో ముందుకు వెళ్తోంది. ప్రస్తుతం డిజిటల్ లావాదేవీలు పెరిగాయి. విద్యుత్ బిల్లు డిజిటల్ లావాదేవీల రూపంలో చెల్లిస్తే బాగుంటుందని అవగాహన కల్పిస్తున్నారు. డిజిటల్ విధానంలో భాగంగా సెల్ఫ్ మీటర్ రీడింగ్ తీసుకోవడంలో చాలామందికి అవగాహన లేదు. అవగాహన లేక సకాలంలో విద్యుత్తు మీటరు రీడింగ్‌కు సిబ్బంది రానిపక్షంలో పెనాల్టీల భారం మోస్తున్నారు.

**స్లాబ్ మారకుండా చక్కటి అవకాశం...**

విద్యుత్తు సిబ్బంది వచ్చి మీటర్ రీడింగ్ తీసేవరకు ఎదురు చూడాల్సిన అవసరం ఉండదు. ఒక్కోసారి సిబ్బంది 5రోజులు ఆలస్యంగా వస్తే యూనిట్లు పెరిగి స్లాబ్ మారి బిల్లు రెండింతలు అవుతుంది. అలాంటి వాటికి తావు లేకుండా వినియోగదారులే సెల్‌ఫోన్ ద్వారా స్వతహాగా రీడింగ్ తీసుకోవచ్చు. ప్రతినెలా ఏ తేదీన రీడింగ్ తీస్తారో వచ్చే నెలలో కూడా ఆ తేదీకి రెండు రోజుల ముందు లేదా తర్వాత సెల్ఫ్ రీడింగ్ తీసుకునేందుకు అవకాశం ఉంటుంది.

**టిఎస్ఎస్‌పిడిసిఎల్ యాప్ ద్వారా బిల్లు చెల్లించే సదుపాయం..**

సెల్‌ఫోన్ ద్వారా మీటర్ రీడింగ్ తీయడం..ఫోన్ పే, గూగుల్ పే, పేటిఎం మాదిరిగానే టిఎస్ఎస్‌పిడిసిఎల్ ప్రత్యేక యాప్ ద్వారా డిజిటల్ విధానంలో బిల్లు చెల్లించవచ్చు. ఈవిధానం అమల్లోకి వచ్చినా వినియోగదారుల్లో అవగాహన లేక వినియోగదారులు ఈ విధానంలో చెల్లింపులు చేయడం లేదు. గూగుల్ ప్లేస్టోర్‌నుంచి టిఎస్ఎస్‌పిడిసిఎల్ ఐటి యాప్ డౌన్‌లోడ్ చేసుకుని, దానికి క్లిక్ చేస్తే డాష్ బోర్డుపై కనిపించే వాటిలో సెల్ఫ్ మీటర్ రీడింగ్‌పై నొక్కాలి. నిర్ధారించుకోవడానికి మళ్లీ సబ్‌మిట్ చేసి ఎనిమిది సంఖ్యల యూనిక్ సర్వీస్ వివరాలు సరిచూసుకోవాలి. స్కాన్ కెడబ్లూహెచ్‌పై క్లిక్ ఛేస్తే వెంటనే స్మార్ట్ సర్వీసెస్ యాప్‌లో వెళ్తుంది. దీనిని ఇన్‌స్టాల్ చేసి స్వయంగా మీటర్ రీడింగ్ తీసుకోవచ్చు. రీడింగ్ తీసుకొని సబ్‌మిట్‌పై క్లిక్‌చేసి సెల్‌ఫోన్ సంఖ్య చేయాలి. దానికి బిల్లు ఎస్ఎంఎస్ రూపంలో వస్తుంది. అనంతరం ఇంటర్నెట్ ద్వారా బిల్లు చెల్లించవచ్చు. ఒకవేళ మీకంటే ముందే సిబ్బంది వచ్చి మీటర్ రీడింగ్ తీసి ఉంటే ఆవిషయం యాప్‌లో కనిపిస్తుంది. మీరే ముందు రీడింగ్ స్కాన్ చేసి బిల్లు తీసుకుంటే..రీడింగ్ సిబ్బందికి 'బిల్ జనరేటెడ్' అని సమాచారం వెళ్తుంది.

## సీపీఆర్ చేయడం వలన ప్రాణాలను కాపాడిన వారం అవుతాం

**సూర్యాపేట, మార్చి 31, ప్రభాతవార్త:**

ఆకస్మిక గుండెపోటు వల్ల వ్యక్తులు మరణించకుండా సీపీఆర్ చేయడం వలన ప్రాణాలను కాపాడిన వారం అవుతావని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంరలో సీపీఆర్ పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మంత్రి మాట్లాడుతూ వయసుతో నిమిత్తం లేకుండా ఆకస్మిక గుండెపోటు వల్ల అనేకమంది మరణిస్తున్నట్లు వస్తున్న వార్తలు బాధను కలిస్తున్నాయని, ఆకస్మిక గుండెపోటు వల్ల సంబవించే మరణాలను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కార్డియో పల్మనరీసస్‌సిటేషన్ పై వైద్య ఆరోగ్యశాఖతోపాటు సాధారణ ప్రజలందరికీ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం జిల్లా అదనపు కలెక్టర్ హేమంత్‌కేశవ్ పాటిల్ మాట్లాడుతూ కోవిడ్ తర్వాత మారిన పరిస్థితులకు వాతావరణ మార్పులకు వయసుతో నిమిత్తం లేకుండా గుండెపోటులతో మరణిస్తున్నారని దీనిని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం సీపీఆర్‌పై ముందుగా మాస్టర్ ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయడం తరువాత రాష్ట్రంలోని ప్రజలందరికీ శిక్షణ ఇవ్వడం చేస్తున్నదని, ముందుగా వైద్య సిబ్బందికి తర్వాత పోలీస్ మిలిగిన అన్ని శాఖలకు, ఐదుగురు రిసోర్స్ పర్సన్ ద్వారా ట్రైనింగ్లు ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ అన్నారు.

## ఆరోగ్య మహిళతో సంపూర్ణ ఆరోగ్యం

**(మొదటి పేజీ తరువాయి..)**

కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతి మంగళవారం మహిళలకు నిర్వహించే ఆరోగ్య పరీక్షల నిర్వహణ తీరు, చికిత్సకు జిల్లా ఆస్పత్రి రిఫరల్‌చేస్తున్న వివరాలు వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆరోగ్య మహిళా కేంద్రాలకు వచ్చే మహిళలకు 8రకాల ఆరోగ్య సమస్యలను గుర్తించి చికిత్స అందించాలని సూక్ష్మ పోషకలోపాలు శారీరక బరువు నిర్వహణ, క్యాన్సర్ స్క్రీనింగ్, రొమ్ము క్యాన్సర్, మెనోపాజ్ నిర్వహణ, మూత్రనాల ఇన్ఫెక్షన్, రుతుస్రావ సమస్యల నిర్వహణ,సుఖ వ్యాధులు తదితర పరీక్షలు సమర్ధవంతంగా నిర్వహించడానికి ప్రధాన శాఖలు ఆరోగయ, ఐకెపి, ఎస్‌హెచ్‌జి మహిళలు ఉపయోగించుకునే విధంగా చూడాలని వైద్య సిబ్బందికి సూచించారు. అవసరమైతే జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్సకు పంపించాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలక సంపూర్ణ ఆరోగ్యం అందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహణకు జిల్లాలో నాలుగు ప్రాథమిక ఆరోగయ కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో భాగంగా మహిళలకు సంబంధించిన 56రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయడం జరుపుతుందన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో అందరిని భాగస్వామ్యులను చేసి అందరూ వైద్యపరీక్షలు చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది పారదర్శకంగా పనిచేసి మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.కేసా రవి,మండల వైద్యాధికారి డా.సుచరిత, పిహెచ్‌ఓ స్వామి, పిహెచ్‌ఎస్‌ఓ పద్మ, సూపర్‌వైజర్ అబ్దుల్లా ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, సిబ్బంది శాంతమ్మ, శావుర్యులు శోభ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కాను.. సేవకుడిని

**(మొదటి పేజీ తరువాయి..)**

ముందుకెళ్తున్నట్లు హుజుర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. నేరేడుచర్ల మార్కెట్ నూతన కమిటి ప్ర మాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో భాగంగ జరిగిన బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. హుజుర్‌నగర్ నియోజకవర్గ ప్రజలు ఇచ్చిన అవకాశంతోనే ఎమ్మెల్యేగా గెలిచానని అభివృద్ధి పనుల మంజూరు సమయంలో ఎమ్మెల్యేనని పనులు చేసేటప్పుడు నేను సేవకుడిని మాత్రమేనని తెలిపారు.పనులు చేయడం ద్వారానే ప్రజల మనస్సు గెలుచుకోవచ్చని రాజకీయంతో కాదని తెలిపారు. నేరేడుచర్ల మండలంలో కొన్ని కమ్యునిస్టు బలంగా ఉన్న గ్రామాల్లో సిసిరోడ్లకు నోచుకోలేదన్నారు. తాను ఎమ్మెల్యే అయిన అనంతరం రాజకీయాలకతీతంగా అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. సిసిరోడ్డుకు కూడ ఎన్నడు నోచుకోని గ్రామాల్లో సైతం నేడు సిసిరోడ్లతో కళకళలాడుతున్నాయన్నారు. నియ్జోకవర్గంలో 130 గ్రామాలు రెండు మున్సిపాలిటీలు ఉన్నాయని అన్ని గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు జరిగినప్పటికి ఇంకా కొన్ని అభివృద్ధి పనులు మిగిలివున్నా యని తెలిపారు. నేరేడుచర్ల, పాలకీడు మండలాల్లో ఇంజవారిగూడెం, చెవ్వారిగూడెం, రోళ్లవారిగూడెం, దిర్శించర్లతో పాటు మరికొన్ని గ్రామాల్లో కొన్ని పనులు కావాల్సివున్నాయని వాటిని కూడ త్వరలోనే పూర్తి చేస్తామని ఆయన హామి ఇచ్చారు. నేరేడుచర్ల పట్టణంలో ప్రధాన రోడ్డు నిర్మాణం జరిగిన సమ యంలో కొంతమంది ఇండ్లు నష్టపోయారని ఆసమయంలో ఉత్తమ్ పెద్ద గొడవ చేశారని, నేడు నేరేడుచర్ల పట్టణం ఎంతో అందంగా తయారైం దన్నారు. ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ మాట్లాడుతు హు జుర్ నగర్ నియోజకవర్గ ప్రజలకు సైదిరెడ్డి లాంటి నాయకుడు ఎమ్మెల్యేగా ఉండటం అదృష్టమన్నారు. ప్రజలకు సేవచేయడమే లక్ష్యంగా పెట్టుకుని నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికోసం సైదిరెడ్డి పాటుపడుతున్నారని తెలిపారు. అంతకుముందు నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 99లక్షల 50వేల నిధులతో చేపడుతున్న మన ఊరు మన బడి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. దీంతోపాటు పట్టణంలోని గరి ణ రామయ్య ఇంటినుంచి వల్లంశెట్ల రమేష్‌బాబు ఇంటివరకు ఎంపి బడుగుల లింగయ్య యాదవ్ నిధులతో నిర్మిస్తున్న సిసిరోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుంచి మార్కెట్ యార్డు వరకు భారి ర్యాలి నిర్వహించి నూతన మార్కెట్ కమిటి ప్రమాణస్వీ కారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన మార్కెట్ కమిటి ఛైర్మన్‌గా నాగండ్ల శ్రీధర్ ఎమ్మెల్యే సమక్షంలో పదవీ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో నేరేడుచర్ల మున్సిపల్ ఛైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ ఛైర్మన్ చల్లా శ్రీలతరెడ్డి, జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య, ఎంపిపి లకుమళ్ల జ్యోతి బిక్షం, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మీనారాయణ, నేరేడుచర్ల, పాలకీడు మండలపార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్‌బాబు, కిష్టపాటి అంజిరెడ్డి, డిసిసిడైరక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, పట్టణ ప్రధాన కా ర్యదర్శి చిత్తలూరి పెద్ద సైదులు, సహకారసంఘం ఛైర్మన్లు అనంతు శ్రీనివాస్‌గౌడ్, ఎరెడ్ల సత్యనారాయణరెడ్డి, శాఖమూరి శ్రీకాంత్, గ్రంథాలయ అభివృద్ధి కమిటి ఛైర్మన్ గుర్రం మార్కెండేయ, రైతు సమన్వయ కమిటి ఛైర్మన్ కొణతం సత్యనారా యణరెడ్డి, చెరువుసంఘం ఛైర్మన్ పేరబోయిన వీరయ్య, కౌన్సిలర్లు తాళ్లూరి సాయి, బాష, అలక సరిత, షక్ షహనాజ్, కుంకు సులోచన, లలితభరత్, మాజి మార్కెట్ కమిటి ఛైర్మన్ ఇంజమూరి యశోదరాములు, మండల పార్టీ ప్రధాన కా ర్యదర్శి ఎల్లబోయిన లింగయ్య పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లాటరీ ప్రజల మధ్య తీయాలి

*మునగాల, మార్చి 31 ప్రభాతవార్త*



మండలంలోని కలకోవ గ్రామంలో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపకాల్లో అవినీతి, అక్రమాలు గోల్‌మాల్ జరిగాయని, గ్రామంలోనే లాటరీ తీయాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కలకోవ గ్రామంలో లాటరీ తీయకుండా కోదాడలో లారీ అసోసియేషన్ బిల్డింగ్‌లో ఎవరినీ లోనికి రానీయకుండా పోలీసులను అడ్డు పెట్టుకుని అధికార పార్టీకి ఉపయోగపడే విధంగా డ్రా తీయకుండా లిస్టు రాసి ఇచ్చిన వారికి మంజూరు చేశారని ఆరోపించారు. 65 మంది లబ్దిదారుల్లో అసలైన అర్హులు కాకుండా ఒకే కుటుంబానికి చెందిన వారికి, గతంలో ఇందిరమ్మ ఇళ్లు కట్టుకుని బిల్లులు తీసుకున్న వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లులు మంజూరు చేశారన్నారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందించి విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని, గ్రామంలో ప్రజల సమక్షంలో లాటరీ తీసి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇరుగు నిరంజన్, సాల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఔషధాల ధరల పెంపు నిర్ణయం దారుణం

*మునగాల, మార్చి 31 ప్రభాతవార్త*

ఔషధాల ధరల పెంపుపై కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దారుణమని సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రాణాలను కాపాడే మందుల ధరలను 12 శాతం పెంచడం పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్యాన్ని దూరం చేసే చర్య అన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి సామాన్యులు అత్యంత అవస్థలు పడుతున్న నేపథ్యంలో తాజాగా కేంద్ర ప్రభుత్వం జ్వరం, ఇన్‌ఫెక్షన్లు, బిపి, చర్మవ్యాధులు, పెయిన్ కిల్లర్లు, యాంటీ బయాటిక్‌లు, యాంటీ ఇన్ఫెక్టివ్‌లు, ఎనీమియా వంటి 800 రకాల మందుల ధరలు పెంచడం ద్వారా ప్రజలపై పెనుభారం పడుతుందని, ఇప్పటికే ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో ఇలా చివరకు ప్రాణాలను కాపాడే మందులను సైతం వదలకపోవడం భాదాకరమన్నారు. పెంచిన ధరలపై కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

## కోమటి కృష్ణయ్య ట్రస్టు సేవలు అభినందనీయం

*కోదాడ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త*



కోమటి కృష్ణయ్య ట్రస్టు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు జాస్తి సుబ్బారావు అన్నారు. శుక్రవారం తమ్మరలో కోమటి కృష్ణయ్య చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంధాలయాన్ని స్థానిక కౌన్సిలర్లు సామినేని నరేష్, సామినేని ప్రమీలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. సమాజంలో గొప్ప వారంతా పుస్తక పఠనం అలవాటు ఉన్నవారేనని, స్థానికంగా ఏర్పాటు చేసిన గ్రంధాలయాన్ని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. పుస్తక పఠనాన్ని ప్రతి ఒక్కరు అలవాటుగా మార్చుకోవాలనిన్నారు. ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా గ్రంధాలయాన్ని ఏర్పాటు చేసి ట్రస్టు ఆధ్వర్యంలో అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నందుకకు గాను ట్రస్టు సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోమటి కృష్ణయ్య, మాజీ సర్పంచ్ సామినేని వెంకటేశ్వరరావు, సామినేని రమేష్, కనగాల జనార్ధన్, కనగాల నారాయణ, మందలపు అనంతరాములు, డాక్టర్ రంగాచార్యులు, జగన్నాధచార్యులు, కోమటి వెంకటరమణ, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

# సహకార సంఘాల బలోపేతానికి కృషి

*నడిగూడెం, మార్చి 31 ప్రభాతవార్త*

సహకార సంఘాల బలోపేతానికి వ్యవసాయ రంగ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. నడిగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో వల్లాపురం గ్రామంలో రూ. 35 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గోదాముల నిర్మాణ పనులను శుక్రవారం ఆయన ప్రారంభించారు. రైతులకు అండగా సహకార సంఘాలు ఉన్నాయన్నారు. రైతులకు కోటి రూపాయల రుణాల సబ్సిడీ చెక్కులను పంపిణీ చేసిన అనంతరం మాట్లాడారు. గత ప్రభుత్వాలు సహకార సంఘాలను నిర్వీర్యం చేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం సంఘాలను అభివృద్ధి పథకంలోకి తీసుకెళ్లిందన్నారు. సహకార సంఘాల అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశానికి ఆదర్శంగా



నిలిచిందన్నారు. సహకార సంఘాల నుండి అందజేసే రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల రైతులకు సంఘాలు ఎంతగానో తోడ్పడుతున్నాయన్నారు. సంఘాల ద్వారా స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలతో పాటు ఎరువులు, పురుగు మందులు కూడా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సింగిల్‌విండో చైర్మన్ పుట్టా రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు కాసాని వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు చంద్రయ్య, వెంకటనర్సయ్య, డైరెక్టర్లు వట్టికూటి వెంకన్న, చిన్నకోటిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, వెంకటరెడ్డి, పద్మ, రమాదేవి, జయమ్మ, సోమ్లా, బొందయ్య, కృష్ణప్రసాద్, బిఆర్ఎస్ నాయకులు నర్సిరెడ్డి, బడేటి చంద్రయ్య, అనంతుల ఆంజనేయులు, ఈదయ్య, వెంకటరెడ్డి, శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతోనే సంఘ అభివృద్ధి

*మునగాల, మార్చి 31 ప్రభాతవార్త*

ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సహకార సంఘ అభివృద్ధి సాధ్యమవుతుందని మునగాల పిఎసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను సంఘం ఆధ్వర్యంలో అందజేశామన్నారు. రైతులు సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. జిల్లా సహకార కేంద్ర బ్యాంకు నుండి తీసుకున్న రుణాలను రైతులు సకాలంలో చెల్లించి సంఘ పురోభివృద్ధికి సహకరించాలన్నారు. సంఘ పరిధిలోని పంట రుణాలు, స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలు రూ. 6.32 కోట్లు ఉన్నట్లు తెలిపారు. సంఘ అభివృద్ధికి పాలకవర్గం, రైతులు, సంఘ సిబ్బంది అందరూ కలిసి పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ బేతం చెన్నారెడ్డి, డైరెక్టర్లు



దేవరం వెంకటరెడ్డి, ఉప్పుల మట్టారెడ్డి, దేవినేని వీరభద్రరావు, కాసర్ల సక్కుభాయమ్మ, మిట్టగణుపుల రామనర్సయ్య, దొంతిరెడ్డి మోహన్‌రెడ్డి, భూక్యా చంద్రు, సోమిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, మిట్టగణుపుల అరుణ, రైతులు ఉప్పుల యుగంధర్‌రెడ్డి, ఉడుం కృష్ణ, గోపిరెడ్డి నాగిరెడ్డి, ఎల్‌పి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితునికి ఆర్థిక సహాయం

*మునగాల, మార్చి 31 ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన నెమ్మాది నాగేశ్వరరావు అనారోగ్యంతో భాదపడుతుండడంతో శుక్రవారం 1993–94 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదివిన అతని స్నేహితులు రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. భాదిత కుటుంబానికి అండగా ఉంటామని బాల్య స్నేహితులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రుద్ర నాగేశ్వరరావు, కోదాటి శ్రీనివాస్, చిల్లంచర్ల నాగరాజు, శెట్టి గిరి, బోనాల వెంకన్న, మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

## సోదరభావంతో ఉండాలి

*నడిగూడెం, మార్చి 31 ప్రభాతవార్త*



మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామంలో శుక్రవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సోదరభావంతో ఉండాలని, దురాచారాలను రూపు మాపాలన్నారు. అసమానతలు లేని సమాజ నిర్మాణానికి కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఆర్థిక అసమానతలు లేనప్పుడే నిజమైన ఆర్థిక అభివృద్ధి జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరెడ్డి, ఎస్ఐ ఏడు కొండలు, ఎంపీవో లింగారెడ్డి, ఆర్ఐ గోపాలకృష్ణ, ఏపీఎం రామలక్ష్మి, ఏపీవో నగేష్, టెక్నికల్ అసిస్టెంట్ సతీష్, కార్యదర్శి మల్లారెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## కరివిరాలలో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

*నడిగూడెం, మార్చి 31 ప్రభాతవార్త*



మండలంలోని కరివిరాల గ్రామంలో శుక్రవారం కంటి వెలుగు శిబిరాన్ని ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు ప్రారంభించారు. ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలన్నారు. కంటి చూపు సమస్యలతో భాదపడేవారంతా శిబిరాలకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు. కళ్లద్దాలు అవసరమైన వారికి ఉచితంగా అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. శస్త్ర చికిత్సలు కూడా చేసేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనిత, ఎంపీవో లింగారెడ్డి, సర్పంచ్ గుర్రం నీలిమా గాంధీ, ఎంపిటిసి రమాదేవి, ఉపసర్పంచ్ కృష్ణ, కార్యదర్శి నాగరాజు, సిబ్బంది రమాదేవి, గీత తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*నడిగూడెం, మార్చి 31 ప్రభాతవార్త*

స్థానిక గ్రామపంచాయితీలో మల్టీపర్పస్ వర్కర్‌గా పనిచేస్తున్న ఎల్. లింగయ్య మృతి చెందడం పట్ల చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. రూ.10 వేలు ఆర్థిక సహాయం అందించారు. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడ ంలో ఆయన చేసిన సేవలు ఎనలేనివన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు మేకల వీరబాబు, మామిడి రామకృష్ణ, శ్రీను, వీరబాబు, నవీన్‌కుమార్, నమృత్ తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ నూతన చైర్మన్, ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 31 ప్రభాతవార్త

మండలంలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీ శాల్మలీకంద ఆదివరాహ లక్ష్మీ నర్సింహ వేణుగోపాలస్వామిదేవస్థానంలో శుక్రవారం నూతన దేవాలయ చైర్మన్, ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, మిర్యాలగూడ డివిజన్ ఇన్‌స్పెక్టర్ రమేష్ పాల్గొని ఆలయ కమిటీ నూతన చైర్మన్‌గా గండు సైదులును, ధర్మకర్తలుగా బండ్ల పవన్, ఆకుల గురవయ్య, గువ్వల రామకృష్ణ, పార్తనబోయిన మట్టపల్లి, సురభి కుషేల్, నందిగామ అంజమ్మ, ఎక్స్ అఫిషియో మెంబర్ ముదుంబై



హరీష్‌కుమారాచార్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎం.పి.లక్ష్మణ్‌రావు, జడ్‌పిటిసి కొప్పుల సైదిరెడ్డి, మండలపార్టీ అధ్యక్షుడు ముడెం గోపిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ షేక్ సలీమారంజాన్, ఉపసర్పంచ్ శీలం ఆదెమ్మ, గోపాలపురం ఎంపిటిసి చీకూరి రాజారావు, కరక్కాయల గూడెం సర్పంచ్ కీత జయమ్మ ధనమూర్తి, మర్రిగూడెం గ్రామ సర్పంచ్ గల్లా సైదులు, ఎస్‌కె.అలీ, ఆవుల వెంకటి, గువ్వల అయోధ్య, చిమట సైదులు, గుండు చినసైదులు, కనకయ్య, మట్టపల్లి, రాములు, పరుశురామ్, శ్రీనివాస్, లింగయ్య, నాగరాజు, వెంకన్న, నవీన్, మట్టపల్లి, గ్రామ పెద్దలు, భక్తులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజీ కేసును సిబిఐకి అప్పగించాలి

**- ప్రొఫెసర్ కోదండరామ్**

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 31 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతుందని తెలంగాణ జన సమితి వ్యవస్థాపకులు ప్రొఫెసర్ కోదండరామ్‌ఆరోపించారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేపర్ లీకేజీ వ్యవహారంలో కనీసం ప్రభుత్వం బాధ్యత మరిచి వ్యవహస్తుందని, పవర్ లీకేజీ కేసును పూర్తి స్థాయిలో సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేశారు. టిఎస్‌పిఎస్ పనివిధానం చూస్తే రోడ్లమీద పల్లీలు అమ్ముకుంటున్నట్లు అమ్ముకున్నారన్నారు. బాధ్యత వ్యవహరించాల్సి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత మరిచిపోయి అక్టోబర్ నుండే పేపర్ లీకేజీ గట్టిగా నడుస్తుంటే కనీసం ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. తప్పు చేసిన వారికి బాధ్యతలు అప్పజెప్పి దర్యాప్తు చేయాలంటే ఎంతవరకు సాధ్యం అవుతుందన్నారు. అందుకే సిబిఐకి అప్పజెప్పాలని టిఎస్‌పిఎస్‌ను బలోపేతం చేయాలంటే పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఇన్నాళ్లు ఖర్చు చేసి పరీక్షలు రాసిన విద్యార్థులకు ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.50 వేలచొప్పున నష్ట పరిహారం చెల్లించాలన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్‌కి, తెలంగాణ ప్రభుత్వానికి సంబంధం ఏమిటన్నారు. తెలంగాణ బిడ్డలు అన్నివిధాలా అన్యాయం అయితే కనీసం వారికి మేము ఉన్నామని భరోసాని కూడా కల్పించలేకపోతున్నారు ఎందుకన్నారు..

# గృహిణి ఆత్మహత్యపై డిఎస్‌పి విచారణ

నేరేడుచర్లటౌన్ మార్చి 31 ప్రభాతవార్త



నేరేడుచర్లలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన ఆత్మూరి గేయశ్రీ(28) సంఘటనపై కోదాడ డిఎస్‌పి వెంకటేశ్వరరెడ్డి శుక్రవారం విచారణ చేశారు. గేయశ్రీ భర్త సుబ్బారావు, అత్త పద్మ అదనపు కట్నం కోసం మానసికంగా వేధించడంతోపాటు ఆమెను ఆత్మహత్య చేసుకునే విధంగా ప్రేరేపించి సూటిపోటి మాటలతో హింసించగా మృతురాలు జీవితంపై విరక్తి చెంది ఈనెల 30న సాయంత్రం స్థానిక జాన్‌పహాడ్ రోడ్డులోని ఇంటిలో ఉరి వేసుకొని చనిపోగా మృతురాలి తండ్రి దోకుపర్తి ఈశ్వరనాగప్రసాద్ గుప్త ఫిర్యాదు మేరకు నేరేడుచర్ల ఎస్ఐ ఎం.నవీన్‌కుమార్ కేసు నమోదు చేయగా నేడు డిఎస్‌పి వెంకటేశ్వరరెడ్డి విచారణ చేశారు.

# రేవూరులో పిడుగుపాటుకు రైతు మృతి

మేళ్ళచెరువు మార్చి 31 ప్రభాతవార్త



మండలంలోని రేవూరు గ్రామంలో శుక్రవారం ఉరుములు, మెరుపులు, వర్షం వస్తున్న సమయంలో రైతు సాదం రామయ్య(45) తన మిరపతోటలో మిరపకాయలకు పట్టాలు కప్పుతుండగా పిడుగు పడి రైతు అక్కడికక్కడే కుప్పకూలి మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానిక ప్రజా ప్రతినిధులంతా ముక్తకంఠంతో కోరారు.

# పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం

**-టిజెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కోదండరామ్**

నేరేడుచర్లటౌన్ మార్చి 31 ప్రభాతవార్త



రాష్ట్రంలో నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చేంత వరకు పోరాటం చేస్తామని తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. ఆయన శుక్రవారం సాయంత్రం నేరేడుచర్లలో నిరుపేదల సంఘం ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాల కోసం చేపట్టిన దీక్ష శిబిరాన్ని సందర్శించిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో 26 లక్షల మంది ఇండ్లు లేని నిరుపేదలు ఉన్నారని, ప్రభుత్వం 8 సంవత్సరాల క్రితం వీరందరికీ ఇండ్ల స్థలాలు ఇచ్చి డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మించి ఇస్తానని హామీలు ఇచ్చి అమలు పరచలేదన్నారు. నేరేడుచర్లలో ఇండ్ల స్థలాలకోసం 75 రోజులు దీక్ష చేశామని, ప్రస్తుతం 40 రోజులు దీక్ష చేస్తున్నారని, వీరిపై గతంలో పెట్టిన కేసులు ఎత్తి వేయాలని, వీరందరికీ న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని అన్నారు. ఆయన వెంట జిల్లా అధ్యక్షుడు మామిడ్ల మల్లయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆశప్ప, నియోజకవర్గ ఇంఛార్జ్ దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డి, రమాశంకర్, వినయ్ కుమార్, బంధంనాయక్, యాకూబ్‌రెడ్డి, శ్రీనివాస్, నిరుపేదల సంఘం నాయకులు వాస పల్లయ్య, వాసా కరుణాకర్, మాల్యాంబి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 31 ప్రభాతవార్త



పట్టణంలోని పెరల్ ఇన్‌ఫినిటివ్ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా శుక్రవారం నిర్వహించారు.ఇందులో భాగంగా చిన్నారులు తమ ప్రీప్రైమరీ విద్యను పూర్తి చేసుకొని ప్రాథమిక విద్యలోకి అడుగు పెడుతున్నసందర్భంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించామని పాఠశాల ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి.ప్రకాశ్ పాల్గొని మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్ కొరకు అధ్యాపక బృందం నిరంతరం కృషి చేయాలన్నారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. తదనంతరం చిన్నారుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులతో ఎంతో ఉత్సాహం వేడుకలలో పాల్గొన్నారు ఈ ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తేజస్విని, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# శ్రీగోపినాథ్ పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే

దేవరకొండ,31మార్చి,ప్రభాతవార్త:



దేవరకొండ మండలం ధర్మ తండాలో శ్రీగోపినాథ్ పండుగలో దేవరకొండ శాసన సభ్యులు , బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోపినాథ్ గిరిజనుల దైవం అని అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఆయన అన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి చింతపల్లి సుబాష్, బొడ్డుపల్లి కృష్ణ, పాత్లవత్ దాస్, పల్సకటం గౌడ్, ముడవత్ అంజ్యానాయక్, రుప్ల నాయక్, రమేష్, చిన్న తదితరులు పాల్గొన్నారు.

# పేదల కళ్లలో ఆనందం నింపడం కోసమే కంటివెలుగు

దేవరకొండ,31మార్చి,ప్రభాతవార్త:



పేదల కళ్లలో ఆనందం నింపడం కోసమే కంటివెలుగు కార్యక్రమం అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శుక్రవారం బద్యానాయక్ తండాలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి కంటి అద్దాలను ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎవరూ కంటి సమస్యలతో బాధపడకూడదనే లక్ష్యంతో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతోపాటు మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు సైతం చేయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి అంగోత్ సీత, ఎంపిటిసి నేనావత్ గాబ్లిబాయి బద్యానాయక్, బొడ్డుపల్లి కృష్ణ, దస్రు, అంగోతు శ్రీను, లక్‌పతి, మేగావత్ హరి, శంకర్, నరేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మూడు పరీక్షా కేంద్రాల ఏర్పాటు

నిడమనూరు, మార్చి 31 ప్రభాతవార్త

ఈ నెల 3వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో మండలంలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎంఈవో లావూరి బాలు తెలిపారు. మండలంలోని ముకుందాపురం ఉన్నత పాఠశాల, నిడమనూరు ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్‌లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మోడల్ స్కూల్‌లో 180 మంది, నిడమనూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 200, ముకుందాపురం ఉన్నత పాఠశాలలో 90 మంది విద్యార్థులను మొత్తం 470 మంది విద్యార్థులను కేటాయించినట్లు తెలిపారు. 24 మంది ఇన్విజిలేటర్లు, ముగ్గురు సీఎస్‌లు, ముగ్గురు డీవోలను నియమించడంతో పాటు పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తున్నట్లు తెలిపారు.

# రథోత్సవంలో పాల్గొన్న బిల్యానాయక్

చింతపల్లి,31మార్చి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. అనంతరం స్వామివారి రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవంలో దేవరకొండ కాంగ్రెస్ నాయకులు కేతావత్ బిల్యానాయక్ పాల్గొని రథాన్ని లాగుతూ భక్తులకు ఉత్సాహాన్ని కలిగించారు. స్వామివారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపిపి భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఖలీల్, మద్దెల కృష్ణ, పికె మల్లేపల్లి సర్పంచ్ అమర్‌నాథ్,ఇడుకుల ఎట్టయ్య, అంగిరేకుల గోపాల్, మేగుతాల మహేష్, మద్దెల ఎట్టయ్యయువజన కాంగ్రెస్ నాయకులు శివ,రవి, శ్రీను, జంగయన, స్థానిక నాయకులు , ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అందరి భాగస్వామ్యంతోనే సంఘ అభివృద్ధి

కోదాడ రూరల్, మార్చి 31 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతోనే సహకార సంఘ అభివృద్ధి సాధ్యమవుతుందని కాపుగల్లు పిఏసిఎస్ చైర్మన్ నంబూరి సూర్యం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సంఘ కార్యాలయంలో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సంఘ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను గురించి వివరించారు. రైతులు పండించిన ధాన్యం నిల్వ చేసుకోవడానికి గోదాంల నిర్మాణం చేపడుతున్నామన్నారు. రైతులకు, సంఘ సభ్యులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక, రుణాలు, చిరు వ్యాపారులకు, చేతి పనివారికి స్వయం ఉపాధి రుణాలను అందిస్తున్నట్లు తెలిపారు. కొంత మంది రైతులను సంఘ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను గురించి అడిగారు. ప్రభుత్వం అందించే లక్ష రూపాయలలోపు రుణమాఫీని సకాలంలో రైతుల ఖాతాల్లో జమ చేయాలని కోరారు. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు నల్లూరి రమేష్, గుండెబోయిన వీరబాబు, ముత్తవరపు వీరయ్య, మార్తి లక్ష్మీనర్సయ్య, బాలెబోయిన వెంకటేశ్వర్లు, ఎజెండ్ల సులోచన, జిల్లా వెంకటేశ్వర్లు, మల్లెల ఆదినారాయణ, మల్లెల రోశయ్య, పోలంపల్లి అచ్చమ్మ, కాపుగల్లు, రెడ్లకుంట గ్రామాల రైతులు ఉన్నం హనుమంతరావు, కాసాని రామారావు, మల్లెల పుల్లయ్య, ఊదర గోపయ్య, నర్రా వేణు, ఎజెండ్ల లక్ష్మీనారాయణ, ముత్తవరపు అప్పారావు, వెల్ది రామచంద్రయ్య, మల్లెల బ్రహ్మయ్య, చల్ల కొండ, సీఈవో షేక్ జానిమియా తదితరులు పాల్గొన్నారు.



## కన్నుల పండుగగా ఉత్సవ విగ్రహాల ఊరేగింపు

కోదాడ రూరల్, మార్చి 31 ప్రభాతవార్త



కోదాడ పట్టణ పరిధిలో గల తమ్మర గ్రామంలోని రెండవ భద్రాద్రిగా పేరు గాంచిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో శ్రీరామ నవమి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రామకోటి ఉత్సవం అశేష భక్తులతో ఘనంగా నిర్వహించబడింది. అందులో భాగంగా శ్రీ సీతారాముల వారు హనుమత్ వాహనంపై ఊరేగుతూ భక్తులను అలరించుచూ గుడి ఆవరణలోని వీధుల్లో తిరుగుతూ భక్తులకు దర్శనమిచ్చాడు. అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఆలయ పూజారులు, ఆలయ కమిటీ చైర్మన్ కనగాల శ్రీధర్, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## కిట్స్‌లో ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్‌పై కార్యశాల

కోదాడ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త



స్థానిక కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం బిటెక్ తృతీయ సంవత్సరం, చివరి సంవత్సరం విద్యార్థినిలకు కెర్నల్ మాస్టర్స్ ఒక్కరోజు కార్యశాల నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ నీలా సత్యనారాయణ తెలిపారు. కెర్నల్ మాస్టర్ కంపెనీ ప్రతినిధి కిషోర్‌కుమార్ విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ ప్రపంచం మొత్తాన్ని ఒక కమ్యూనిటీగా మార్చేసిన ఘనత ఇంటర్నెట్‌కు దక్కిందన్నారు. మనుషుల జీవితాలను మరింత అత్యాధునికం చేసేందుకు ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ మరికొద్ది సంవత్సరాల్లో సాకారం కాబోతుందన్నారు. విప్లవత్మక మార్పులు ఐఓటి ద్వారా సాధ్య పడుతుందని విద్యార్థులు రాబోయే సాంకేతికతను అందిపుచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ సలహాదారులు పోతుగంటి నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, వివిధ విభాగాధిపతులు ఎజాజ్, నరేష్‌రెడ్డి, రమేష్, స్రవంతి, జనార్ధన్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో కౌంటర్ పెట్టి పదవులు అమ్ముతున్న రేవంత్

### రేవంత్ వైఖరితో పరుగులు పెడుతున్న బిజెపి

నల్లగొండ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలో ఏళ్ల తరబడి పనిచేసిన వారికి కాకుండా టిడిపి నుండి వచ్చిన బ్యాచ్‌కే పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పదవులు కట్టబెడుతున్నారని, గాంధీభవన్‌లో కౌంటర్ పెట్టి పదవులను అమ్ముకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి నూక కిరణ్ యాదవ్ ఆరోపించారు. శుక్రవారం ఆర్అండ్‌బి అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తన తండ్రి, తాతల కాలం నుండి కాంగ్రెస్‌లో పనిచేశారని, తాను కూడా 2014 వరకు ఉద్యోగం చేసి ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రత్యక్షంగా రాజకీయాల్లోకి వచ్చానన్నారు. పొన్నాల లక్ష్మయ్య, ఉత్తమ్ కుమార్‌రెడ్డి పార్టీ అధ్యక్షులుగా ఉన్న సమయంలో ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని, రేవంత్‌రెడ్డి అధ్యక్షుడిగా అయిన తరువాత సీనియర్ కాంగ్రెస్ నాయ కులకు ప్రాధాన్యత లేకుండా పోయిందన్నారు. ఒరిజనల్ కాంగ్రెస్ వలస కాంగ్రెస్ మాదిరిగా పార్టీగా మారిందని, రేవంత్ పీఎలు రాష్ట్ర కమిటీలు రాస్తున్నారని ఆరోపించారు. 24 మంది ఉపాధ్యక్షులు, 84 మంది ప్రధాన కార్య దర్శుధలు, 15 మంది అధికార ప్రతినిధులుగా కమిటీలు వేస్తే అందులో యాదవులకు ప్రాధాన్యత లేదన్నారు. పార్టీలో తమకు ప్రాధాన్యత లేకపోవడం మూలంగా పార్టీకి రాజీనామా చేస్తున్నానని, తన రాజీనామాను ఆమోదించాలని కోరారు. రేవంత్‌రెడ్డి తీరుతోనే రాష్ట్రంలో బిజెపి ఉత్సాహంగా పరుగులు పెడుతుందన్నారు.



## బడ్జెట్‌కు మున్సిపల్ కౌన్సిల్ ఆమోదం

కోదాడ రూరల్, మార్చి 31 ప్రభాతవార్త




కోదాడ పురపాలక సంఘం బడ్జెట్ సమావేశం శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ అధ్యక్షతన స్థానిక ఎంఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి గాను ఆదాయం రూ. 40.18 కోట్లుగా, వ్యయం రూ. 40.18 కోట్లుగా తీర్మానించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సవరించిన బడ్జెట్ అంచనాలు ఆదాయం రూ. 35.40 కోట్లు, వ్యయం రూ. 35.40 కోట్లుగా ఆమోదిస్తూ తీర్మానించారు. దీనిలో గ్రీన్ బడ్జెట్ కింద రూ. 2.30 కోట్లు, పట్టణంలో వివిధ అభివృద్ధి పనుల కొరకు రూ. 3.85 కోట్లు, పారిశుద్యం కొరకు రూ. 2.37 కోట్లు, విద్యుత్ చార్జీల చెల్లింపు కొరకు రూ. 1.25 కోట్లు, సిబ్బంది జీతభత్యాల కోసం రూ. 6.30 కోట్లు కేటాయించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

నడిగూడెం, మార్చి 31 ప్రభాతవార్త

టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజికి సంబంధించి హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని మండల బిజెపి ఉపాధ్యక్షుడు షేక్ లతీఫ్ అన్నారు. శుక్రవారం స్థానికంగా జరిగిన బిజెపి పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రశ్నాపత్రాల లీకేజికి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. 30 లక్షల మంది నిరుద్యోగుల ఆశలను నీరుగార్చారన్నారు. టిఎస్‌పిఎస్‌సి చైర్మన్‌ను సస్పెండ్ చేయాలన్నారు. కఠిన చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చల్లా శ్రీనివాస్, మేకల నాగరాజు, వట్టికూటి పాపయ్య, ముప్పా కొండయ్య, రవి, రాము తదితరులు పాల్గొన్నారు.

## పానుగోడులో వ్యక్తిపై హత్యాయత్నం

గరిడేపల్లి, మార్చి 31 ప్రభాతవార్త



మండల పరిధిలోని పానుగోడు గ్రామంలో జూలకంటి మైసయ్యపై అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు హత్యాయత్నానికి పాల్పడగా కేసు నమోదు చేసి నట్లు గరిడేపల్లి ఎస్ఐ కొండల్‌రెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. పానుగోడు గ్రామానికి చెందిన జూలకంటి మైసయ్య అతని సోదరునితో పొలం పంచాయతీ ఉందని, పాత కక్షలు దృష్టిలో పెట్టుకుని మైసయ్య సోదరుని కుమారుడు నరేష్ అతని స్నేహితులు కొమ్మరాజు దుర్గయ్య, నందిపాటి మధు కలిసి మైసయ్యపై కర్రలతో, రాళ్ళు, కొడవలితో దాడిచేశారని తెలిపారు. మైసయ్య ఈన ఇంటి నుంచి గరిడేపల్లికి వస్తుండగా రోడ్డుపై దాడి చేసినట్లు మైసయ్య భార్య నాగమణి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. దాడిలో గాయపడిన మైసయ్యను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## మషాల్ మార్చ్ ర్యాలీ

నల్లగొండ టౌన్, మార్చి 31 ప్రభాతవార్త



పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛత స్వేవ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 1250 మంది మహిళా పొదుపు సంఘం సభ్యులు, శానిటేషన్ సిబ్బందితో మషాల్ మార్చ్ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని వివిధ వార్డుల నుండి మహిళా పొదుపు సంఘం సభ్యులు క్లాక్ టవర్ సెంటర్ వరకు చేరుకుని టౌన్ హాల్ పక్కన గల పంచతంత్ర పార్కుకు చేరుకున్నారు. మున్సిపల్ కమీషనర్ డాక్టర్ కెవి రమణాచారి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతపై వారితో ప్రతిజ్ఞ చేయించారు. చెత్తరహిత నగరానికి మద్దతు ఇస్తామని, తడి పొడి చెత్తలను వేరు చేస్తామని, పట్టణ ప్రగతి సందేశాన్ని ప్రచారం చేస్తామని వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మెప్మా సిబ్బంది, జవాన్‌లు, ఆర్‌పిలు, శానిటేషన్ సిబ్బంది, మహిళా పొదుపు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 3వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం

పెద్దవూర, మార్చి 31 ప్రభాతవార్త:



ఏప్రిల్ 3వ తేదీ నుండి పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవుతున్నాయి. మండలంలో నాలుగు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. అన్ని కేంద్రాలకు సీసీ కెమరాలు అమర్చడం జరిగింది. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలులో ఉంటుంది. ఎవరు సెల్‌ఫోన్ తీసుకుని విధులకు హాజరుకారాదు. మండలంలో మొత్తం 750మంది విద్యార్థులు హాజరవుతున్నారు. 38మంది ఉపాధ్యాయులను ఇన్విజిలేటర్‌గా, 04 చీఫ్ సూపరింటెండెంట్‌లను, 04 డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లను నియామకం చేయడం జరిగింది. మంచినీటి సౌకర్యం, ప్రాథమిక చికిత్స కొరకు డాక్టర్లను ప్రతి సెంటర్ వద్ద నియమించడం జరిగిందని మండల విద్యాధికారి బాలునాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## ముగిసిన కంకాలమ్మ జాతర

పెద్దవూర, మార్చి 31 ప్రభాతవార్త:



మండలంలోని తుంగతుర్తి గ్రామపంచాయతీ పరిధిలో గల రామన్న గూడెం గ్రామం వద్ద గిరిజనుల ఆరాధ్యదైవమైన కంకాలమ్మ దేవత ఉత్సవాలు ముగిశాయి. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి నాడు రెండు రోజు లు కొనసాగుతాయి. ఈ ఉత్సవాలకు భద్రాచలం, ఖమ్మం, మహబూబ్ నగర్, వరంగల్, హైదరాబాద్, గుంటూరు తదితర ప్రాంతాల నుండి గిరిజనులు ఈ జాతరకు వస్తారు. భక్తులు నైవేద్యంగా పరమాన్నం పెడుతారు. తెల్లవారుజామున యాటలను అమ్మవారికి బలి ఇచ్చి మొక్కులు తీర్చుకుంటారు.

# సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

నిడమనూరు, మార్చి 31 (ప్రభాతవార్త)

బిఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమ్మేళనాలు పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపుతున్నాయని నోముల భగత్ పేర్కొన్నారు. శుక్రవారం కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మండల బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టి పకడ్బందీగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు బిఆర్ఎస్ కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలు నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయ అనుబంధాన్ని బలోపేతం చేస్తాయన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అందజేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు ప్రధాన పాత్ర పోషించాలన్నారు. బిఆర్ఎస్ కార్యకర్తలకు ఉన్న శక్తి సామర్థ్యాలు ప్రత్యర్థి పార్టీల కార్యకర్తలకు లేవన్నారు. ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాల్సిన భాద్యత కార్యకర్తలపైనే ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులంతా



సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. బిఆర్ఎస్, తెలంగాణ రాష్ట్రం దేశానికి రోల్ మోడల్‌గా మారాయని, తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు మరెక్కడా అమలు కావడం లేదన్నారు. ఏప్రిల్ 20 వరకు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో ఆత్మీయ సమ్మేళ నాలు నిర్వహించాలని పార్టీ నిర్ణయించి ందన్నారు. రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్యయాదవ్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. కాంగ్రెస్ నాయకులకు పదవులు మీద ఆశ తప్ప ప్రజా సమస్యలపై ధ్యాస లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎంపిపి బొల్లం జయమ్మ, డిసిసిబి డైరెక్టర్ విరిగినేని అంజయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ చంద్రారెడ్డి, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్ జవాజి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపిపి చేకూరి హనుమంతరావు, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, బైరెడ్డి సత్యనారాయణరెడ్డి, నూకల వెంకటరెడ్డి, పోలే డేవిడ్, తాటి సత్యపాల్, కేశ శంకర్, రమేష్, మహేష్, జానయ్య, మండలి సునీత, బొల్లం రవి, జాల పాపయ్య, గోగుల వెంకన్న, శ్రీనివాసరావు, నన్నెబోయిన సత్యనారాయణ, రవి, నాగేంద్ర నారాయణ, జంగిలి రాములు, ఆంజనేయులు, మేరెడ్డి వెంకటరమణ, సలీం, భాస్కర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గరుడోత్సవం

నడిగూడెం, మార్చి 31 (ప్రభాతవార్త)



మండలంలోని సిరిపురం శ్రీ కోదండరామస్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. శుక్రవారం గరుడోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో చేపట్టారు. గ్రామ వీధుల గుండా స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున గరుడోత్సవంలో పాల్గొని భగవంతుని కృపకు పాత్రులయ్యారు. ఆలయ అర్చకులు చక్ర ధరాచార్యులు ఎంతో నిష్ఠతో పూజా కార్యక్రమాలు చేపట్టారు. తీర్థప్రసాదాల వినియోగంతో కార్య క్రమాలు ముగిశాయి. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేశారు.

## బైపాస్‌లో రోడ్డు ప్రమాదం

### 12 మందికి గాయాలు - ఒకరి పరిస్థితి విషమం

నల్లగొండ టౌన్, మార్చి 31 (ప్రభాతవార్త)

నల్లగొండలోని నార్కెట్‌పల్లి - అద్దంకి బైపాస్ రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో 12 మందికి గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమ యంగా ఉండడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. గుంటూరు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న ఇద్దరు దంపతుల కారు మర్రిగూడ బైపాస్ సమీపంలో అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టి ఎదురుగా హైదరాబాద్ నుండి మిర్యాలగూడ వైపు ప్రయాణికులతో వస్తున్న జైలో వాహనం పై పడడంతో అందులో ప్రయాణిస్తున్న 9 మందికి గాయా లయ్యాయి. క్షతగ్రాతులను హుటాహుటిన అంబులెన్స్‌లో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. భాదితులు ఇచ్చిన ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్ఐ కంచర్ల భాస్కర్‌రెడ్డి తెలిపారు.

# క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాలు సాధించాలి

శాలిగౌరారం, మార్చి 31 (ప్రభాతవార్త)

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలు సాధించాలని శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వి అన్నారు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురజాల మాజీ సర్పంచ్ మారం వేణుగోపాల్‌రెడ్డి కుమారుడు పవన్‌కుమార్‌రెడ్డి జ్ఞాపకార్థం మండలంలోని చిత్తలూరు, ఊట్కూరు, శాలిగౌరారం ఉన్నత పాఠశాలలో దాదాపు 150 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు, స్కేళ్లు పంపిణీ చేశారు. చిత్తలూరులో మార్కెట్ కమిటీ చైర్మన్ తేజస్వి మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎటువంటి ఆందోళనకు గురి కాకుండా పౌష్టికాహారంతో పాటు తగినంత నీరు తీసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. లయన్స్ క్లబ్ వారు విద్యార్థులను ప్రోత్సహించి సేవలు అందించడం అభినందనీయమన్నారు. పదవ తరగతిలో మంచి మార్కులు సాధించే వారికి నగదు పారితోషికం అందజేస్తామని దాతలు ప్రకటించారని జోనల్ చైర్మన్ ఎర్ర శంభులింగారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు మారం



వేణుగోపాల్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షులు బుడిగె శ్రీనివాస్, వావిలాల రామలింగయ్యశర్మ, చిర్రబోయిన శ్రీనివాస్, వడ్లకొండ భిక్షం, దామెర్ల శ్రీనివాస్, నాయకులు మామిడి సర్వయ్య, సర్పంచ్‌లు వేముల లింగయ్య, మామిడికాయల జయమ్మ, ఎంపిటిసి దాసరి ప్రమీల, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రఘుపతి

నల్లగొండ టౌన్, మార్చి 31 (ప్రభాతవార్త)



నల్లగొ ండ బార్ అసోసియేషన్‌కు శుక్రవారం జరిగిన ఎన్నికల్లో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా నేతి రఘుపతి గెలుపొందారు. ఆయన తన సమీప ప్రత్యర్థి టి. కిరణ్‌కుమార్‌పై ఒక్క ఓటు తేడాతో గెలుపొందారు. ప్రధాన కార్యదర్శిగా జనిగల రవికుమార్ తన సమీప ప్రత్యర్థి శ్రీనివాసరెడ్డిపై గెలుపొందారు. మొదటి ఉపాధ్యక్షుడిగా పోతగోని లాలయ్య, రెండవ ఉపాధ్యక్షుడిగా మోర ప్రవీణ్‌కుమార్, కోశాధికారిగా దాసరి యాదగిరి, సహాయ కార్యదర్శిగా పెరుమాళ్ల శేఖర్, క్రీడల కార్యదర్శిగా ఏర్పుల కామేశ్వర్ తదితరులు ఎన్నికయ్యారు.

## బిసి మండల్ కమీషన్‌ను అమలు చేయాలని వినతి

మునుగోడు, మార్చి 31 (ప్రభాతవార్త)



దేశంలో 50 శాతానికి పైగా ఉన్న బీసీల సమగ్ర అభివృద్ధికి మండల్ కమీషన్ కమిటీ చేసిన సిఫారసులను అమలు చేసేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని బీసీ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పానుగంటి విజయ్, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బూడిద మల్లికార్జున్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, బీసీ ప్రతినిధుల బృందంతో ఢిల్లీలో కేంద్ర సామాజిక న్యాయశాఖ సహాయ మంత్రి రాందాస్ అత్వాలే, సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, సిపిఐ జాతీయ కార్యదర్శి రాజాలను కలిసి వినతిపత్రాలను అందించారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ బీసీ డిమాండ్ల పరిష్కారానికి, ప్రత్యేక కార్యాచరణ రూపొ ందిస్తామని, ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉంటామని అత్వాలే, సీతారాం ఏచూరి, రాజాలు హామీ ఇచ్చారని తెలిపారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి బీసీలకు పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని, జాతీయ స్థాయిలో చేపడుతున్న జనగణనలో బీసీ కులగణన చేపట్టి బీసీల జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు.

## వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం

శాలిగౌరారం, మార్చి 31 (ప్రభాతవార్త)



వ్యక్తిగత పరిశుభ్రతతోనే ఆరోగ్యం ఉంటుందని మండల వైద్యాధికారి వెంకన్న అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కెజిబివి పాఠశాలలో విద్యార్థినిలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు భవాని, జ్యోతిలు మాట్లాడుతూ కిశోర బాలికల్లో పౌష్టికాహార లోప వ్యాధి రక్తహీనత సాధారంగా వస్తుందన్నారు. దీనిని హిమోగ్లోబిన్ తక్కువగా ఉండడాన్ని బట్టి గుర్తిస్తారన్నారు. ఇలాంటి వాటి నివారణకు సమతుల ఆహారం తీసుకోవాలన్నారు. అనంతరం ప్రతి ఒక్కరు రోజు ఆహారంలో చిరుధాన్యాలు తీసుకోవాలని సూచించారు. కొర్రలు, సామలు, రాగులు, పెసర్లు, సజ్జలు, జొన్నలు మొదలగు చిరుధాన్యాలను తీసుకోవడం ద్వారా ఐరన్, కాలుష్యం, ప్రోటీన్స్, విటమిన్స్ సమృద్ధిగా లభిస్తాయని తెలిపారు. అనంతరం చిరుధాన్యాల మీద వ్యాసరచన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గౌర వీరయ్య, ఎస్ఓ ఉమాదేవి, పిహెచ్ఎన్ రాములమ్మ, రేణుక, మల్లమ్మ, కరుణ, సంధ్య, స్వరూప, అమరావతి, అరుణ, శివాని, జ్యోతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన తహసీల్దార్

కనగల్, మార్చి 31 (ప్రభాతవార్త)



మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పదవ తరగతి వార్షిక పరీక్షల కేంద్రంలో ఏర్పాట్లను శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధిస్తున్నట్లు తెలిపారు. ఎంఈవో తరి రాములు మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో 275 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తాగు నీటి సదుపాయం, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచామని, పరీక్షా కేంద్రాల వద్ద వైద్య సిబ్బంది అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. ఏర్పాట్ల పట్ల తహసీల్దార్ సంతృప్తి వ్యక్తం చేశారు.

## నకిరేకల్ మున్సిపాలిటీ కార్యాలయం ముందు ధర్నా

నకిరేకల్, మార్చి 31, ప్రభాతవార్త :





నకిరేకల్ మున్సిపాలిటీలో ప్రవేశపెట్టిన బడ్జెట్ తూతూమంత్రంగా, అవినీతిమయంగా ఆమోదించడంపై మొత్తం మున్సిపాలిటీ అవినీతిమయం అని మున్సిపాలిటీ కార్యాలయం ముందు దైద రవీందర్ ధర్నా నిర్వహించారు. నకిరేకల్ మున్సిపాలిటీలో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ తూతూ మంత్రంగా ఆమోదించుకున్నారు. వాస్తవంగా కలెక్టర్ కానీ జాయింట్ కలెక్టర్ గాని బడ్జెట్ సమావేశానికి హాజరై ఆమోదించాలి కానీ అలా చేయకుండా వారికి ఇష్టం వచ్చినట్టు ఆమోదించుకున్నందుకు నిరసనగా మరియు మున్సిపాలిటీ ఆధీనంలో ఉన్న నర్సరీ జాగా 700 గజాల భూమి ప్రైవేట్ వ్యక్తుల చేతిలోకి ఎలా పోయిందని దీనిపై విచారణ చేయాలని మున్సిపాలిటీ కార్యాలయం ముందు నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

## కిరాణ షాప్‌ను ప్రారంభించిన నకిరేకల్ ఎంపిపి బచ్చుపల్లి శ్రీదేవిగంగాధర్‌రావు

నకిరేకల్, మార్చి 31, ప్రభాతవార్త :



నకిరేకల్ మండల కేంద్రంలోని తాటికల్ రోడ్డులో గల నిరుపేద కుటుంబానికి చెందిన మర్రి వెంకటేశ్వర్లు ఇటీవలే ప్రమాదవశాత్తు మరణించగా, బీదవెలుగు ఫౌండేషన్ వారు రూ. 1లక్షతో కిరాణం షాప్ మరియు కుట్టుమిషన్ అందించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా నకిరేకల్ ఎంపిపిని ఆహ్వానించి వారి చేతులమీదుగా కిరాణం షాప్ ప్రారంభించడం జరిగింది. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ కుటుంబ పెద్ద దిక్కు కోల్పోయిన పేద కుటుంబానికి అండగా నిలిచిన బీదవెలుగు ఫౌండేషన్ సభ్యులకు వారు అభినందనలు తెలియజేశారు. ఈ కుటుంబానికి తన సహాయ సహాకారాలు ఎల్లప్పుడు ఉంటాయని ఎంపిపి అన్నారు. ఈ కార్యక్రమంలో బీదవెలుగు ఫౌండేషన్ సభ్యులు బానాల రామ్‌రెడ్డి, లాజరస్, శేఖర్ మరియు బిజిఆర్ సైన్యం ప్రతినిధులు పాల్గొన్నారు.

## సరంపేటలో పోషణ పక్ష కార్యక్రమం

మర్రిగూడ, మార్చి 31 ప్రభాతవార్త



మండల పరిధిలోని సరంపేట గ్రామంలో శుక్రవారం పోషణ పక్షం కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఐసీడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్యం ఉండాలంటే పౌష్టికాహారం అవసరమని ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారాన్ని అందజేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. చిరుధాన్యాల వంటకాలు తీసుకుంటే వాటిల్లో ఖనిజ లవణాలు సమపాళ్లలో అందుతాయన్నారు. గర్భిణీల్లో రక్తహీనత ఏర్పడకుండా ప్రతి రోజు ఆకుకూరలు, గ్రుడ్లు ఆహారంలో తీసుకోవాలన్నారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం జరుగుతుందన్నారు. వివిధ రకాల వంటకాలను చిన్నారులకు పౌష్టికాహారంగా అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెనమళ్ల వెంకటమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పద్మ, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఎఎన్ఎం జ్యోతి, అంగన్‌వాడీ టీచర్ కళమ్మ, శివన్నగూడెం సెక్టార్ అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పాల్వాయి ఉన్నత పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

గుర్రంపోడ్, మార్చి 31, ప్రభాతవార్త :



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం రోజున పదవ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు. పదవ తరగతి విద్యార్థులు మరియు తొమ్మిదవ తరగతి విద్యార్థులు తమ అనుభవాలను పరస్పరం గుర్తు చేసుకున్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సి.హెచ్ వెంకట్రామిరెడ్డి, ఎంపిపి ఎస్ పాల్వాయి హెచ్ఎం సిహెచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు కుకుడాల శ్రీనివాస్, వై. రమణ, మహమ్మద్ అన్వర్ పాషా, పసునూరి శ్రీనివాసులు, నేలంటి వెంకటేశ్వర్లు, రమావత్ రమేష్, విష్ణుకాంత,నర్సిరెడ్డి, ముక్కమల రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

కనగల్, మార్చి 31 ప్రభాతవార్త



బాత్‌రూమ్‌లో దూలానికి ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన గురువారం మద్యరాత్రి మండల పరిధిలోని మాధవా పురం గ్రామంలో చోటుచేసుకు ంది. ఎస్ఐ నగేష్ తెలిపిన వివరాల ప్రకారం తలారి సుజాత(38)కు మాధవాపురంకు చెందిన తలారి వెంకన్నతో గత 20 సంవత్సరాల క్రితం వివాహం జరిగిందని, వీరికి కుమారుడు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు. భార్యాభర్తల మధ్య మనస్పర్థలతో మనస్తాపం చెందిన సుజాత ఉరి వేసుకుని మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి సోదరుడు సాయి ఫిర్యాధు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## పత్రికా ప్రకటన

తేది: 05 04 2023 మరియు 14 4 2023 జరుగు డా॥ బాబు జగ్జీవన్‌రామ్ మరియు డా॥ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవముల సందర్భంగా కార్యక్రమాలను రూపొందించుకొనుటకు గాను తేది 01 04 2023న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ సమావేశ మందిరములో ఒక సమావేశము నిర్వహించుటకు నిర్ణయించనైనది. కావున అట్టి సమావేశమునకు షెడ్యూల్డు కులముల మరియు షెడ్యూల్గు తెగల సంఘ ప్రతినిధులు వారి అభిప్రాయములను తెలియజేయుటకు గాను హాజరుకాగలరని కోరనైనది.

## దుస్సా రాంమూర్తికి సన్మానం

తిరుమలగిరి 31 ప్రభాతవార్త

జై భారత్ బిసి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన దుస్సా రాంమూర్తి, ఎస్‌టి పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైలన శ్రీను నాయక్‌లను బిసి సంక్షేమ సంఘం, ప్రజా ఉద్యమకారుల ఆధ్వర్యంలో మున్సి పాల్టీలోని పద్మశాలి భవన్‌లో శుక్రవారం సన్మానించారు. ఈ సంద ర్భండా బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ వెంటనే కుల గణన చేపట్టి బిసిల జనాభా లెక్కలు తేల్చాలని సామాజిక, రాజకీయ రంగాల్లో బిసిలకు అందాల్సిన సంక్షేమ ఫలాలను అందించాలని కోరారు. బిసిలు ఐక్యమై రాజ్యాధికారంలోకి రావాలనే లక్ష్యం గా ఉద్యమాల్లో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై భారత్ జాతీయ ఉపాధ్యక్షులు గుండు వెంకన్న, బిసి పోరాట వేదిక రాష్ట్ర సమతి నాయకులు వంగరి బ్రహ్మం, ఎస్‌టి పోరాట వేదిక రాష్ట్ర సమితి సభ్యులు యాకుబ్‌నాయక్, రవి, జయరాములు, రమేష్, వెంకటయ్య, శేషగిరి, రాములు, సోమకృష్ణ, శేఖర్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన శ్రీకాంత్‌రాజ్

నాగారం 31 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామానికి చెందిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి అఖిలభారత రైతు కూలీ సంఘం సభ్యులు అనంతోజు ఉపేందర్‌చారి అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మెన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్ ఉపేందర్‌చారి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి వారి పిల్లల చదువు కోసం భరోసా కల్పించాడు. రూ.5000 ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు, గ్రామస్తులు తదితరులుపాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

తిరుమలగిరి 31 ప్రభాతవార్త

మున్సిపాల్టీ కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తి తీర్చడానికి మున్సిపాల్టీ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను, మేనేజర్ బుచ్చిబాబు, కౌన్సిలర్లు శాగంటి అనసూర్య, బత్తుల శ్రీను, సరిత, ప్రియలత, జూనియర్ అసిస్టెంట్ ఖదీర్, సానిటరీ ఇన్స్‌ఫెక్టర్ లక్ష్మణ్, బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కిరాణం షాప్ ప్రారంభం

తిరుమలగిరి 31 ప్రభాతవార్త



తిరుమలగిరి మున్సిపాల్టీ పరిధిలోని 5వ వార్డులో బండి సోమన్న గారి మహేష్ కిరాణం జనరల్ స్టోర్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ పోతరాజు రజిని రాజశేఖర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మూల యాదగిరి, మోడెపు వీరన్న, చందయ్య, వెంకన్న, వీరన్న, లాలు, సోమనారాయణ, స్వామి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బంగారు తెలంగాణ కాదు బంగారు కుటుంబం అయింది

### : బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు

తిరుమలగిరి 31 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత బంగారు తెలంగాణ అని చెబుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబమే బంగారు కుటుంబంగా మారిందని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బిజెపి కార్యాయంలో బూతు స్వశక్తి కరుణ అభియాన్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్ధాలన్నింటిని మరిచి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని చెప్పారు. ప్రగతి భవనం నిర్మాణం, ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ నిర్మాణం మీద ఉన్న శ్రద్ధ పేద ప్రజలకు ఇవ్వాల్సిన డబుల్ బెడ్ రూంల ఇండ్ల నిర్మాణం ఎందుకు చేపడుతలేరని ప్రశ్నించారు. జిల్లాలో ఐకెపి కేంద్రాల్లో జరిగిన రైతుల ధాన్యం కొనుగోలు కుంభకోణంపై విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేశారు. సాండ్, ల్యాండ్ మాఫీయా కొనసాగుతుందని చెప్పారు. విద్యుత్ ఛార్జీలు 9 సార్లు, బస్సు ఛార్జీలు ఏడు సార్లు పెంచారని భూముల రిజిస్ట్రేషన్ ఛార్జీలు పెంచి ప్రజలను దోపిడి చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో రెండు లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉంటే కొన్ని ఉద్యోగాలు వేసి వాటికి సంబంధించిన పేపర్లు లీక్ చేయడం దుర్మార్గమైన పని అని అన్నారు. పెద్దల హస్తం లేకుండా లీకేజీలు జరగవని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని చెప్పారు. కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన వాటిని కిందిస్థాయిలో ప్రజలకు వివరించాలని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య,పేరాల పూలమ్మ, రవి, సాయిబాబా, నాగార్జున, యాదగిరి, దీనదయాల్, శంకర్, వెంకన్న, సోమయ్య, హనుమంతు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీపై మోడీ సర్కార్ తీరు చట్ట విరుద్ధం

తుర్కపల్లి ప్రభాతవార్త:




బీజేపీ ప్రభుత్వం చేస్తున్న పాలనకు వ్యతిరేకంగా ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో యాదాద్రిభువనగిరి జిల్లా కేంద్రంలో జాతీయ రహదారిపై శుక్రవారం నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యుఐ నాయకుడు గడ్డమీది నిఖిల్ గౌడ్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ యొక్క లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేయడాన్ని బీజేపీ ప్రభుత్వం కక్ష పూరితంగా సాధింపు చర్యలకు పలుపడుతూ దేశ సంపద ఆదానీ, అంబానీలకు కట్టబెడుతూ పేద మధ్య తరగతుల ప్రజలపై భారం మోపుతున్నారు. ఈ మోడీ ప్రభుత్వం రాహుల్ గాంధీ, ప్రాంతీయ పార్టీల ప్రతిపక్షాల గొంతు నొకుతున్నారు. కరోనా సమయం నుండి దేశ ప్రజలను దృష్టిలో పెట్టుకొని నిత్యావసర వస్తువులు తగించాలి, కానీ కేంద్ర ప్రభుత్వం పెంచుతూ పోతున్నారు. అనేక కుటుంబాలు కోవిడ్ బారిన పడి లక్షల డబ్బు వైద్యం కోసం ఖర్చు పెట్టుకున్నారు. కానీ దేశం ఉచిత వైద్యం లేని పరిస్థితి మన దేశం. రైతులకు పండించిన పంటకు గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా దేశ ప్రజలను మోసం చేస్తున్నారు. ఇది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే తప్ప ప్రజలకు శ్రేయస్కర విషయం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవోపేతంగా వసంత నవరాత్రోత్సవములు

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :

యాదగిరిగుట్టలోని శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీపర్వత వర్ధినీ సమేత రామలింగేశ్వర స్వామి వారి ఆలయం (శివాలయం)లో శ్రీసీతారామచంద్రస్వామి వారి వసంత నవరాత్రోత్సవములు -2023 వైభవోపేతంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా శుక్రవారం శివాలయంలో నిత్యారాధనల అనంతరం శ్రీసీతారామచంద్రస్వామి వారికి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రుద్రహవనం, ఛండీ హవనం నిర్వహించారు. అనంతరం శ్రీసీతారామహనుమత్ మూల మంత్ర జపములు, దశశాంతి పంచసూక్త పారాయణములతో అభిషేకములు, ఆధ్యాత్మిక రామాయణ పారాయణమ, శ్రీసీతారామ హనుమత్ మూర్తులకు అష్టోత్తర శతనామార్చనలు, శ్రీసీతారామచంద్రస్వామి వార్ల పట్టాభిషేక మహోత్సవ వేడుకలను ఆలయ సిద్ధాంతి, ప్రధానార్చకులు, అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తులకు సీతారామచంద్రస్వాముల పట్టాభిషక్త మహోత్సవ ప్రత్యేకతను వివరించారు. అదేవిధంగా రాత్రి 7 గంటల నుండి 8,30 గంటల వరకు శివాలయం యాగ మండపంలో నిత్యారాధనలలో భాగంగా శ్రీసీతారామ హనుమత్ మూర్తులకు సహస్రనామార్చనలు, నివేదన, నీరాజన, మంత్రపుష్పములు, తీర్థప్రసాద, వితరణ మొదలగు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుకలలో ఆలయ అనువంశిక ధర్మకర్త బీ.నరసింహామూర్తి, కార్యనిర్వహణాధికారి ఎన్.గీత, ఉపకార్యనిర్వహణాధికారి, సహాయ కార్యనిర్వహణాధికారి, పర్యవేక్షకులు, ఉద్యోగ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఆలయానికి శాశ్వతంగా బియ్యం అందిస్తున్న పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్

**-ఫౌండేషన్ చైర్మన్ ఉపేందర్ గుప్త**

**అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలిపిన భక్తులు**

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట వాస్తవ్యుడైన పుల్లూరు ఉపేందర్ గుప్త శ్రీ పుల్లూరి అనంతలక్ష్మి ఫౌండేషన్ స్థాపించి అనేక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా రాజాపేటలోని శ్రీరామకృష్ణ సాయి మందిరంలో పూజలకు అన్నదానం ప్రసాదం కోసం అవసరమైన బియ్యంను అందిస్తూ భక్తులందరిచే మన్ననలు పొందుతున్నారు. కరోనా రెండు దఫాలుగా, ఇప్పటివరకు కూడా హైదరాబాదులోని ప్రభుత్వ ఆసుపత్రులు వద్ద పేదలకు అన్నదానం నిర్వహిస్తూ, అయ్యప్ప మాల ధారత సమయంలో భక్తులకు 41 రోజు అన్నదానం, అల్పాహారం అందిస్తూ సేవలు చేస్తున్న ఉపేందర్ స్వగ్రామమైన రాజాపేటలో



శాశ్వతంగా ఆలయానికి అవసరమైన బియ్యం అందిస్తున్నారు. గత నవంబర్ 20వ తేదీన 16వ మాల ధారణ సందర్భంగా రాజాపేట శ్రీ రామకృష్ణా సాయి మందిర్‌లో మహా పడిపూజ ఘనంగా నిర్వహించిన అనంతరం తాను ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా పుల్లూరి ఉపేందర్ సూర్యకళ దపంతులను పలువురు సత్కరించారు. వచ్చే ఏడాది నుంచి శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో జరిగే శ్రీరామనవమి వేడుకలను తానే పూర్తి ఖర్చులతో నిర్వహించనున్నట్లు ప్రకటించారు. అంతకుముందు వేసవికాలంలో గురువారం రాజా పేటలో జరిగే సంతోల మజ్జిగ, మంచినీటి పంపిణీ నాలుగు నెలలపాటు నిర్వహించారు. కరోనా సమయంలో పేద కుటుంబాలకు హోం క్వారెంట్ టీన్ సమయంలో అవసరమైన నిత్యవసర సరుకులను మండలం లో అందజేశారు. విద్యార్థులకు అవసరమైన సలహాలు, సూచనలతోపాటు, మెటీరియల్ కూడా లయన్స్ క్లబ్ తరపున అధ్యక్షుని హోదాలో ఉపేందర్ అందజేసి ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల మన్ననలు పొందాడు. మరిన్ని సేవా సహాయ కార్యక్రమాలు రాజాపేటలో నిర్వహించనున్నట్లు ఉపేందర్ తెలిపారు.

# పర్యవరణ పరిరక్షణకు ప్రజలు కృషి చేయాలి

**-రెడ్కో ప్రైవేటు భాగస్వామ్యంతో వాహన చార్జింగ్ కేంద్రం ప్రారంభం**

**-యాదగిరిగుట్టలో ప్రారంభించిన రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి**

**-రాష్ట్రవ్యాప్తంగా చార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు కృషి**

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:

రాష్ట్రంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రిలో ఎలక్ట్రికల్ వాహనాల చార్జింగ్ కేంద్రాన్ని రాష్ట్ర పునరుత్పాధక శక్తి అభివృద్ధి సంస్థ చైర్మన్ వై.సతీష్‌రెడ్డి ప్రారంభించారు. సురేంద్రపురి సమీపంతో ఏర్పాటు చేసిన చార్జింగ్ మిషన్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో(పీపీపీ మోడల్) ఏర్పాటు చేసిన మొదటి చార్జింగ్ కేంద్రం ఇది. ఈ సందర్భంగా రెడ్కో చైర్మన్ వై.సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. యాదాద్రికి ఎలక్ట్రిక్ వాహనాల్లో వచ్చే భక్తులు తమ వాహనాలు చార్జింగ్ చేసుకునేందుకు వీలుగా ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. మార్కెట్ ధర కంటే ఎక్కువ యూనిట్ ధరతో వాహనాలు చార్జింగ్ చేసుకునే వీలు ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు మౌలిక వసతులు పెంచేందుకు రెడ్కో సంస్థ అహర్నిహలు కృషి చేస్తోందని చెప్పారు. హైదరాబాద్ సిటీతో పాటు జిల్లాలోనూ చార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో రెడ్కో సంస్థ సొంతంగా చార్జింగ్ కేంద్రాలు ఏర్పాటు



చేస్తోందన్నారు. మరికొద్ది రోజుల్లోనే ఇవి వాహనదారులకు అందుబాటులోకి రాబో తున్నాయన్నారు. పర్యావరణ పరిక్షణలో ప్రజలు పాలు పంచుకోవాలని, ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలుపై మరింత ఆసక్తి చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడాయిగూడెం ఉపసర్పంచ్ పోశెట్టి, చార్జింగ్ కేంద్రం యాజమాని జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఆరుట్ల కమలదేవి రామచంద్రరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధ్రువపత్రాల పంపిణీ

యాదగిరిగుట్ట ప్రభాతవార్త:



యాదగిరిగుట్ట మండలం పెద్ద కందుకూరు గ్రామంలో కుట్టుమిషన్ శిక్షణలో నైపుణ్యం పొందిన మహిళలకు ఆరుట్ల కమలాదేవి చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో సుమారు రెండు సంవత్సరాల నుండి ఉచిత శిక్షణ పొందిన వంద మందికిపైగా మహిళలకు ధ్రువపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ భీమగాని మాధవి రాములు అధ్యక్షతన జరిగింది. సర్టిఫికెట్లు పొందిన ప్రతి మహిళకు త్వరలో కుట్టుమిషన్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో భూపాల్‌రెడ్డి, ఆరుట్ల ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఆరుట్ల సుశీల దేవి, మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతారాములు, మాజీ శాసనసభ్యులు పల వెంకట్‌రెడ్డి, ఎంపీపీ చీర శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:



ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలోని మోత్కూర్ రాయగిరి ప్రధాన రహదారిపై బస్టాప్ వద్ద రానున్న వేసవి కాలంలో బాటసారులకు, పాదచారులు దాహార్తిని తీర్చుకోవడానికి వీలుగా మూటకొండూర్ బాల నాగయ్య శర్మ జ్ఞాపకార్ధం వారి కుమారుడు మూటకొండూర్ కార్తీక్ శర్మ చలివేంద్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జెన్నాయి కోడె నగేష్, ఎంపీటీసీ యాస కవిత, ఆత్మకూరు గ్రామ ప్రముఖులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## గొంగిడి ఫౌండేషన్ ఆర్థిక సాయం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేట గ్రామంలో ఇటీవల మరణించిన ఆకిరెడ్డి బాలయ్య కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈశ్వరమ్మ, శ్రీశైలం, నాగిర్తి రాజిరెడ్డి, మాడిశెట్టి సత్యనారాయణ, ఎస్.తిరుమలేష్, ఎర్రగోకుల జశ్వంత్, కాకర్ల ఉపేందర్, బెడిద వీరేశం, అంకతి ఎల్లయ్య, ఈర్ల నరసయ్య, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



## గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై ఎంపీడీఓ సమీక్ష

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:

మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉపాధి హామీ పనులపైన, గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపైన ఎంపీడీఓ యాదగిరి సమీక్షా నిర్వ హించారు. గ్రామాల్లో తప్ప కుండా అన్ని గ్రామాల్లో ఉపాధి పనులు కల్పించాలని ఆదే శించారు. గ్రామాల్లో ప్రతి



రోజు పారిశుద్ధ్య పనులు, మొక్కలకు నీరు పోయించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఎంపీఓ పద్మావతి మేడం, ఏపీఓ, ఈసీ, ఉపాధి హామీ సిబ్బంది, కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

# చైల్డ్ ఫ్రెండ్లీ విభాగంలో శ్రీనివాస్‌నగర్‌కు రాష్ట్రస్థాయి అవార్డు

## -పలువురి అభినందనలు..ప్రశంసలు

*మిర్యాలగూడ రూరల్, మార్చి 31 ప్రభాతవార్త*

గ్రామస్తులు తమపై ఉంచిన నమ్మకాన్ని వమ్ముచేయకుండా గ్రామమే కుటుంబంగా, గ్రామస్తులనే తమ కుటుంబ సభ్యులుగా భావించి గ్రామాభివృధ్ధే తమ ధ్యేయంగా పనిచేసిన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్ సర్పంచ్ బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి) నేటి తరం ప్రజాప్రతినిధులకు అదర్శప్రాయుడు. ముఖ్యమంత్రి కెసిఆర్ నాయకత్వంలోని టిఆర్ఎస్ ప్రభుత్వం పల్లెల, సత్వర సమగ్రాభివృద్ధికి చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమాన్ని, పంచాయతీ అభివృద్ధికి వివిధ ఖాతాల ద్వారా అందిస్తున్న నిధులను ప్రజాభాగస్వామ్యంతో నిస్వార్థంగా పారదర్శకంగా ప్రత్యేక కార్యాచరణతో గ్రామంలోని ప్రభుత్వం ప్రతిపాదించిన అన్ని అంశాలలో ఉత్తమ ప్రతిభకనబరిచ్చన నూతన గ్రామపంచాయతీ శ్రీనివాస్‌నగర్ జాతీయ పంచాయతీ అవార్డులు 2021-22లో రాష్ట్రస్థాయిలో చైల్డ్ ఫ్రెండ్లీ విభంగాలో బహుమని అందుకోవడం అభినందనీయమని ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలు అన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన 9 అంశాలలో మండలస్థాయితో పాటు జిల్లాస్థాయిలో 6 విభాగాల్లో ఉత్తమ అవార్డు పొందడం అదే స్ఫూర్తితో రాష్ట్రస్థాయి ఎంపిక కమిటి శ్రీనివాస్‌నగర్‌ను చైల్డ్ ఫ్రెండ్లీ విభాగంగా ఎంపిక చేసి శుక్రవారం హైద్రాబాద్‌నగర్‌లోని రాజేంద్రనగర్ అచార్య జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర పరిశ్రమలు, ఐటి, మునిసిపల్‌శాఖ, పట్టణాభివృద్ధి శాఖమంత్రి కెటిఆర్ చేతుల మీదుగా రాష్ట్రస్థాయి అవార్డును అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటరమణచౌదరి(బాబి), పంచాయతీ కార్యదర్శి అనితలను సన్మానించి అవార్డుతో పాటు మెమోంటో, ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం అవార్డు గ్రహీత బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి) మాట్లాడుతూ మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, రాష్ట్రంలోని మోడల్‌రోల్‌గా పంచాయతీని తీరిద్దిదడంతో రాష్ట్రస్థాయిలో అనేక మంది ప్రముఖులు, విద్యావేత్తలు, అధికారులు తమ గ్రామాన్ని సందర్శించి అదర్శవంతంగా అభివృద్ధి చేశారని అభినందించినట్లు తెలిపారు. పంచాయతీరాజ్ 2018 చట్టంలో పంచాయతీలకు ఉన్న విశిష్ట అధికారాలను సద్వినియోగం చేసుకుంటూ అభివృద్దే లక్ష్యంగా దృఢసకల్పంతో చేపట్టిన పనులు తనకు, గ్రామప్రజలకు గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. అవార్డు గ్రహీత వెంకటరమణచౌదరిని రాష్ట్ర అగ్రో అభివృద్ధి సంస్థ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌బిఅర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థం, ఎంపిటిసిలు, సర్పంచులు, పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణ తదితరులు అభినందించారు.



# పోషక విలువలతో కూడిన అహారాన్ని తీసుకోవాలి

*త్రిపురారం, మార్చి 31 ప్రభాతవార్త*

అరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించడంలో మహిళల పాత్ర కీలకమని,గర్భిణీలు, కిశోర బాలికలలో రక్తహీనత లేకుండా, అందుకు అవసరమైన బలవంతమైన, పోషక విలువలతో కూడిన అహార పదార్ధం తీసుకోవాలని దామరచర్ల సిడిపిఓ చంద్రకళ అన్నారు. పోషణ్ పక్షోత్సవాల్లో శుక్రవారం మండలంలోని నీలాయిగూడెంలో ఐసిడి సాధన నిర్వహించిన పోషణ్ పక్వాడ కార్యక్రమంలో మాట్లాడుతూ గర్భిణీస్త్రీలు, కిశోర బాలికలల్లో రక్తహీనత సమస్యలు అధికంగా ఉంటాయని, వాటిని అధిగమించేందుకు ఐరన్ క్యాల్షియం లభించే చిరుధాన్యాలను అహారంగా తీసుకోవాలన్నారు. అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ శంకర్‌నాయక్ అధ్వర్యంలో రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి అనుముల పాండమ్మ, జడ్‌పిటిసి భారతి, సర్పంచ్ ముడిమాళ్ళ కొండమ్మ, సూపర్‌వైజర్లు ఫరీదా, నాగమణి, విజయలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు, అశావర్కర్లు తదిరతులు పాల్గొన్నారు.



# ఛలో ఢిల్లీ ర్యాలీని విజయవంతం చేయాలి: మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

*మిర్యాలగూడ అర్బన్, మార్చి 31 ప్రభాతవార*



ప్రజలపై పన్నుల భారం మోపుతూ కార్పొరేట్లకు రాయితీలిస్తున్న మోడి ప్రభుత్వాన్ని గద్దెదించాలని సిపిఎం రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానికంగా అయన మాట్లాడుతూ ఈనెల 5న ఛలో ఢిల్లీ విజయవంతం చేయాలని, మోడి సర్కార్‌ను గద్దెదించితేనే దేశానికి భవిష్యత్ ఉంటుందన్నారు. కార్మిక కర్షక ప్రజావ్యతిరే విధానాలను అవలంభిస్తుందని విమర్శించారు. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి సామాన్య ప్రజలు బతకలేని పరిస్థితి నెలకొందన్నారు. 5న ఛలో ఢిల్లీ మజ్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబీర్‌కార్ మల్లేష్, నాయకులు పండు, మంగారెడ్డి, సైదులు, వెంకట్‌రెడ్డి, సోమయ్య, బాబు, జగన్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శేఖర్‌రెడ్డి అధ్వర్యంలో..పారిశుద్ధ్యం కార్మికులకు చీరల పంపిణీ

*మిర్యాలగూడ క్రైం, మార్చి 31 ప్రభాతవార్త*



శ్రీరామనవమి సందర్భంగా కౌన్సిలర్‌రెడ్డి శేఖర్‌రెడ్డి అధ్వర్యంలో బిఎల్అర్ బ్రదర్స్,ముఖ్యఅతిధులుగా హాజరైన జిల్లా కిసాన్‌సెల్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్ రామకృష్ణలు, కాంద్రాతి రాజులు మున్సిపల్ పారిశుద్ధ్యం కార్మికులకు చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపల్‌ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్అర్) చేస్తున్నటువంటి సేవా కార్యక్రమాల్లో భాగంగా శ్రీరాములు వారి కళ్యాణాన్ని పురస్కరించుకొని పారిశుధ్య కార్మికులకు దుస్తుల పంపిణీ 8ఏళ్లు నుండి అందజేస్తున్నట్లు తెలిపారు. మధ్యతరగతి ప్రజల కోసం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వాటిలో ముఖ్యంగా పేదింటి అడపడుచులకు శ్రీశ్రీనివాసకళ్యాణ శుభమస్తు, మ్యారేజ్ కిట్లు, ముస్లింషాలకు షాదీ ముబారక్ కిట్లు, దేవాలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలతో పాటు వేసవిలో చలివేంద్రాలు, మజ్జిగ కేంద్రాలు పెరుగన్నం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# అభివృద్ధి పనులు వేయవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి

*మిర్యాలగూడ అర్బన్, మార్చి 31 ప్రభాతవార్త*



మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశంలో రూ.9323లక్షల బడ్జెట్ అదాయ వ్యయాన్ని అమోదించారు. పట్టణ ప్రకృతివనం, కంటి వెలుగు శిబిరాలను పరిశీలించి పట్టణ ప్రకృతివనంలో నడకదారి, పెన్సింగ్ అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అదేశించారు. ఈ సమావేశంలో కమిషనర్ రవీంద్రప్రసాద్, వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు(విష్ణు), కౌన్సిలర్లు రామకృష్ణ, దేశిడి శేఖర్‌రెడ్డి, ముదిరెడ్డి నర్సిరెడ్డి, తిరునగరు నాగలక్ష్మిభార్గవ్, చీదెళ్ల సత్యవేణి, సాధినేని స్రవంతిలు పాల్గొన్నారు.

### కంటి వెలుగు శిబిరానిన తనిఖీ చేసిన కలెక్టర్

మిర్యాలగూడ పట్టణంలోని శాంతినగర్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని జిల్లా కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. కంటి పరీక్షలు నిర్వహిస్తున్న తీరును, రికార్డులను, అద్దాల పంపిణీ రికార్డులను పరిశీలించి వైద్యాధికారులతో శిబిరాల నిర్వహణ తీరును తెలుసుకున్నారు. ప్రతి రోజు 120మంది కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు వైద్యాధికారి వివరించగా అర్హులైన ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించాలని అదేశించారు.

# సీఎం కేసీఆర్ పాలనలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ

*మోటకొండూర్ ప్రభాతవార్త:*



ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మోటకొండూర్ మండల కేంద్రంలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ మండల పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 24 గంటల విద్యుత్, రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపినీ, కేసీఆర్ కిట్టు, తదితర పథకాలు అమలవుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, అన్నారు. ఇలాంటి పథకాలు ఏర్పాటు చేసే నాయకుడు కోసం దేశ ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. ఆలేరు నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు ఎదురులేదని తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ.. కార్యకర్తలే బిఆర్ఎస్‌కు బలం, బలగం అని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఇప్పటివరకూ జరిగిన అభివృద్ధి ఏ ప్రభుత్వ హాయాంలో జరుగలేదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే పట్టుకొమ్మలని, రాబోయే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కెసీఆర్ ప్రభుత్వం అమలు సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్ళాలని సూచించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ గోంగిడి మహేందర్‌రెడ్డి మాట్లాడారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోట్ల యాదయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మదర్ డెయిరి చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది రవీందర్ గౌడ్, జడ్పిటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, ఎంపీపీ పైల్ల ఇందిరా సత్యనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ ఇల్లందుల మల్లేష్ గౌడ్, సీనియర్ నాయకులు భూమండ్ల ఐలయ్య, పన్నాల అంజిరెడ్డి, బైరోజు వెంకటాచారి, కృష్ణం రాజు, బాలయ్య, జంగారెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అంధత్వరహిత సమాజ నిర్మాణానికే కంటి వెలుగు

*చిట్యాల రూరల్, మార్చి 31 ప్రభాతవార్త*

అంధత్వ రహిత సమాజ నిర్మాణమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ఈ శిబిరాన్ని ప్రజలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మానవ దేహంలో నేత్రాలు ప్రధానమైనవని, నిరుపేదలు ఎవరూ కంటి సమస్యలతో భాదపడవద్దనే ఉద్దేశ్యంతోనే సీఎం కెసిఆర్ కంటి వెలుగు శిబిరాలను ప్రారంభించారన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ప్రజా సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వంలో సీఎం కెసిఆర్ అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. నాలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ రాష్ట్రాల్లో కంటి వెలుగు కార్యక్రమాలను ప్రారంభిస్తామని చెప్పడం తమ ప్రభుత్వం పనితీరుకు నిదర్శనమన్నారు. గత ప్రభుత్వాలు ఎన్నడూ ప్రజారోగ్యం గురించి పట్టించుకోలేదని, సీఎం కెసిఆర్ మాత్రం గ్రామాలకే డాక్టర్లను పంపించి కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలు, మందులు పంపిణీ చేస్తున్నాడని తెలిపారు. అనంతరం గ్రామంలోని అంబేద్కర్ మెమోరియల్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న జగ్జీవన్‌రామ్, అంబేద్కర్ విగ్రహాలను ఆయన పరిశీలించారు. ఏప్రిల్ 14 వరకు ఆవిష్కరణ పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. నిర్మాణ పనులకు అయ్యే ఖర్చులను కూడా ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, ఎంపిటిసి దుబ్బ పద్మ కుమారస్వామి, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, మండల కోఆప్షన్ మోసిన్, కార్యదర్శి కృష్ణయ్య, వైద్యాధికారి ఉబ్బు నర్సింహ, డాక్టర్ శ్రీలక్ష్మి, ఆప్తమెట్రిస్టు మేడి ప్రశాంతి, ఆపరేటర్ స్వామి, ఎఎన్ఎంలు పార్వతి, మల్లమ్మ, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారగోని శివశంకర్‌గౌడ్, మాజీ సింగిల్‌విండో చైర్మన్ రాచకొండ కిష్టయ్య, చెరుకుపల్లి శశిరేఖ మహేష్, కోయగూర నర్సింహ, వార్డు సభ్యులు బొడిగె బాలరాజు, అంబాల ప్రవీణ్, బుస్సు లింగస్వామి, గోపగోని నర్సింహ, భీమిడి చిన్న వెంకట్‌రెడ్డి, బుస్సు మధుసూదన్, చెరుకు స్వామి, చెరుకు రామలింగం, చెరుకుపల్లి సాయిలు, నమ్ముల అనిల్, కాసర్ల రాజు, రావుల మధు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు

*త్రిపురారం, మార్చి 31 ప్రభాతవార్త*



తల్లిదండ్రుల తర్వాత గురువులదే ఉన్నతస్థానమని, వారు చూపిన దారిలో కష్టపడి ఇష్టంగా క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలకు ఎదుగవచ్చని పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావూరి వెంకన్న అన్నారు. మండలంలోని చెన్నాయిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు తాము గత ఆరేళ్లుగా కలిసి చదువుకున్న పాఠశాల నుండి స్నేహితుల నుండి వెళ్లిపోతున్నామంటూ బాధాతప్త హృదయంతో వీడలేమంటూ విడిచి వెళ్లిపోతున్నామంటూ వీడ్కోలు పలికారు. అనంతరం జిల్లా అధ్యక్షులు కొండ లింగయ్య సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గోపి, సత్యనారాయణ, సైదయ్య, అంజమ్మ, మక్లానాయక్, సైదులు, నరసింహస్వామి, దశరథనాయక్, శ్రీదేవి, శ్రీనివాస్, దుర్గామల్లేశ్వరి, జ్యోతి, తిరుపతమ్మ, రాము, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలి

*చిట్యాల రూరల్, మార్చి 31 ప్రభాతవార్త*

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో ఉంటూ కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని నార్కెట్‌పల్లి సిఐ కె. శివరాంరెడ్డి, పెద్దకాపర్తి సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పెద్దకాపర్తి, వనిపాకల గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో శుక్రవారం పదవ తరగతి విద్యార్థులకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాలను నిర్వహించారు. వనిపాకలలో సీఐ శివరాంరెడ్డి, పెద్దకాపర్తిలో సర్పంచ్ జలంధర్‌రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరై వారు మాట్లాడుతూ పదో తరగతిలో 10 జీపీఎ సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఎలాంటి భయాందోళనకు గురి కాకుండా సమయపాలన పాటిస్తూ పరీక్షలు రాయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలుఎ అందరినీ ఆకట్టుకున్నాయి. ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఎంపిటిసి ముద్దసాని నీతా వెంకటరమణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు బుగ్గోజు రామలింగాచారి, దంతూరి శంకర్‌గౌడ్, విద్యాకమిటీ చైర్మన్ ఆవుల మంజుల జానయ్య, నర్సింహ, వైస్ చైర్మన్ నీలకంఠం నరేష్, ఉపసర్పంచ్ నూతి సత్యశ్రీ వెంకటేశం, పుడమి సాహితి వేదిక అధ్యక్షుడు చిలుముల బాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు కైలాసం, శకుంతల, బ్రహ్మయ్య, జాన్ ఆఫ్జన్, రవీందర్‌రెడ్డి, రాపోలు శ్రీనివాస్, శోభారాణి, మల్లేష్, సరిత, మహాదేవి, మహేందర్‌రెడ్డి, పంతంగి వెంకటేశం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గర్బిణీలు, బాలింతలకు రక్త పరీక్షలు

*చిట్యాల, మార్చి 31 ప్రభాతవార్త*

మున్సిపాలిటీ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అంగన్‌వాడీ కేంద్రం-1లో ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలలకు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎసిడిపివో వెంకటమ్మ మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు రక్తహీనత ఉన్న వారికి గర్భిణీల్లో 12 శాతం రక్తం లేని వారికి డాక్టర్ కిరణ్ పలు సలహాలు, సూచనలు అందించారు. రక్తహీనతను అధిగమించాలంటే పోషకాహారం క్రమంగా తీసుకోవాలన్నారు. పాలు, గ్రుడ్లు, ఆకుకూరలు, చిరుధాన్యాలను రోజు వారీ ఆహారంగా తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రోజా, హెల్త్ డిపార్టుమెంట్ సూపర్‌వైజర్ వెంకటరామనర్సమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ రమాదేవి, ఎఎన్ఎం సరళ, పుష్ప, ఎండి అక్రమ్, సైన్స్ టీచర్ మధుమతి, ప్రధానోపాధ్యాయులు మాధవి, అంగన్‌వాడీ టీచర్లు అపర్ణ, అరుణ, బుజ్జమ్మ, జ్యోతి, శోభారాణి, వరమ్మ, ఆశా వర్కర్లు సైదమ్మ, శైలజ, జయమ్మ, రజిత, ఆయా అరుణ తదితరులు పాల్గొన్నారు

# అక్షరమా నిను మరచి ఎలా ఉండగలనమ్మా పాట ఆవిష్కరణ

*చిట్యాల రూరల్, మార్చి 31 ప్రభాతవార్త*



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కవి, రచయిత అంతటి సదానందం రచించిన అక్షరమా నిన్ను మరచి ఎలా ఉండగలనమ్మా... అనే పాటను బుస్సు సునీత స్వరకల్పనలో బాతరాజు మహేష్ దర్శకత్వంలో బుస్సు లింగస్వామి నిర్మాతగా శ్రీరామలింగేశ్వరస్వామి దీవెనలతో బుస్సు అనన్య ఆదిత్య రూపొందించిన యూట్యూబ్ పాటను నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య చేతుల మీదుగా శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వృత్తి గొప్పదని ఈ సమాజంలో అజ్ఞానాన్ని తొలగించేది కేవలం గురువులేనన్నారు. అక్షరాల విలువను, చదువు నేర్పించిన గురువుల గొప్పతనాన్ని సరళమైన పదజాలంతో పాటను రచించి నాటి విద్యార్థి దశలోని రోజులను గుర్తుకు తెచ్చిన సదానందం, గాయని సునీతతో పాటు బృందం సభ్యులను అభినందించారు. ఈ పాటతో బృందం సభ్యులు మరింత గుర్తింపు తమ సొంతం చేసుకోవాలని, ఇంకా మరెన్నో పాటలను తన కలం నుండి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, జడ్పీటీసి సుంకరి ధనమ్మ యాదగిరిగౌడ్, సర్పంచ్ రత్నం పుష్పమ్మ నర్సింహ, ఎంపిటిసి దుబ్బ పద్మకుమారస్వామి, మండల కోఆప్షన్ సభ్యులు మోసిన్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు మారగోని శివశంకర్‌గౌడ్, రాచకొండ కిష్టయ్య, కోయగూర నర్సింహ, చెరుకు మధు, బొడిగె బాలరాజు, అంబాల ప్రవీణ్, చెరుకు రామలింగం, చెరుకు స్వామి, చెరుకుపల్లి సాయిలు, బుస్సు మధు, బుస్సు అరుణ్‌కుమార్, నమ్ముల అనిల్, రావుల మధు, కాసర్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# చిరుధాన్యాలతోనే ఆరోగ్యం పదిలం



*చిట్యాల రూరల్, మార్చి 31 ప్రభాతవార్త*

గ్రామాల్లో లభించే చిరు ధాన్యాలు, కూరగాయలు మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, వీటి వినియోగంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ ప్రాజెక్టు ఏసీడీపీవో వెంకటమ్మ, ఎంపీటీసీ దేశబోయిన స్వరూపా నర్సింహ అన్నారు. మండలంలోని వెలిమినేడు గ్రామంలో శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం సరఫరా చేస్తున్నా పోషకాహార సామాగ్రితో ప్రత్యేకంగా అలంకరణ చేసి చిరుధాన్యాలపై గర్భిణీలు, మహిళలు, బాలికలు, విద్యార్థులకు అవగాహన కల్పించి ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా హాజరై మాట్లాడారు. గర్భిణీలు చిరుధాన్యాలతో తయారు చేసిన వంటకాలను తినడం వలన ఆరోగ్యవంతమైన పిల్లలకు జన్మనిస్తారని తెలిపారు. ప్రతి రోజు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాల ప్రాధాన్యం పెంచాలన్నారు. పౌష్టికాహారం తీసుకుంటేనే ఆరోగ్యంగా ఉంటారని వివరించారు. కిశోర బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ పారిజాత, హెచ్ఎం నర్సిరెడ్డి, ల్యాబ్ టెక్నీషియన్ నరేష్,

# ఆధ్యాత్మికతతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణ

*చిట్యాల రూరల్, మార్చి 31 ప్రభాతవార్త*

చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామ పరిధిలోని కట్టమైసమ్మ తల్లి ఆలయం పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం నీడనిచ్చే 13 రకాల మొక్కలను సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, ఎంపిటిసి ముద్దసాని నీతా వెంకటరమణారెడ్డిల ఆధ్వర్యంలో మంగళవారం నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ పరిసరాల్లో మొక్కలు నాటడం వలన ఆయానికి వచ్చే భక్తులకు ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన వాతావరణం, నీడతో పాటు సేదతీరడానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, నూతి వెంకటేశం, నీలకంఠం నరేష్, తెల్సూరి లింగయ్య, గుండెపూరి చంద్రయ్య, గంట్ల పుల్లారెడ్డి, గుండెబోయిన నర్సింహ తదితరులు పాల్గొన్నారు.



# కొనసాగుతున్న ఎన్ఎస్ఎస్ శిబిరం

బీబీనగర్, మార్చి 31 ప్రభాతవార్త

మహాత్మాగాంధీ యూనివర్సిటీ పరిధిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ సైనిక శిక్షణ మహిళా డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరం, బ్రాహ్మణపల్లి, రహీంఖాన్‌గూడ గ్రామాల్లో జరుగుతున్నాయి. ఐదో రోజు ప్రత్యేక శిబిరాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఎస్ఐ సైదులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సేవా భావాన్ని అలవర్చుకోవాలని, దీని వల్ల బాధ్యతాయుతమైన పౌరులుగా తయారు అవుతారన్నారు. ఈ సందర్భంగా యూనిట్-1, యూనిట్-2 హరితహారం, ఇంటింటి సర్వే నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ పిఓలు డా॥విజయలక్ష్మి, ఝాన్సీరాణి, వాలంటీర్స్ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఇంటి సభ్యుల వివరాలు, విద్యావంతులు కానీ వారు, నిరుద్యోగులు, డ్రాప్ ఔట్స్ కారణాలు, ఉపాది అవకాశాలు, భవిష్యత్తు ఉపాధి ప్రణాళికను, ఆదాయ వనరులకు సంబంధించిన వివరాలను సేకరించారు. గ్రామ ప్రజలు చాలా బాగా సహకరించి వివరాలు అందించినట్లు తెలిపారు. అనంతరం ఎన్‌సిసి వాలంటీర్స్ గ్రామంలో హరితహారంలో భాగంగా బ్రాహ్మణపల్లి ప్రైమరీ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ సురకంటి సత్తిరెడ్డి, మంచాల రవికుమార్, ఉప సర్పంచ సదాలక్ష్మి, ఎంపిటిసి కొలను సత్యమణి, ప్రిన్సిపల్ డా॥ఆర్.పాండురంగ శర్మ, ప్రోగ్రాం అధికారి డా॥విజయలక్ష్మి, ఎన్.ఝాన్సీరాణి, లెక్చరర్స్ డా॥రమాదేవి, కె.సంతోష, కె.భాగ్యలక్ష్మి తదితరులున్నారు.




# గూడూరులో కంటి వెలుగు శిబిరం ప్రారంభం

బీబీనగర్, మార్చి 31 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత కంటి వెలుగు శిబిరాన్ని శుక్రవారం ఎంపిపి యర్కల సుధాకర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా॥ఇందిరా, ఎంపిటిసి తోర్పునూరి స్వప్న రాజశేఖర్, గ్రామ సర్పంచ గడ్డం బాల్‌రెడ్డి, ఉప సర్పంచ, వార్డు సభ్యులు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులున్నారు.

## బట్టుగూడెంలో సీతారామచంద్రుడి రథోత్సవంలో రథాతాన్ని లాగిన గూడూరు

బీబీనగర్, మార్చి 31 ప్రభాతవార్త

శ్రీరామ నవమి సందర్భంగా బీబీనగర్ మండలం బట్టుగూడెంలో సీతారామచంద్ర స్వామి రథోత్సవ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని రథాన్ని లాగాడు. అనంతరం మండలంలోని రుద్రవెల్లి గ్రామంలోని శ్రీ సీతారామంచద్ర స్వామి వారి రథోత్సవంలో పాల్గొని ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించి అర్చకులచే స్వామి వారి ఆశీర్వచనాలు తీసుకున్నారు. ఈ కార్యరకమంలో బట్టుగూడెం సర్పంచ మాదవి పురుషోత్తంరెడ్డి, ఎంపిటిసి బాలచందర్, ఉప సర్పంచ నారాయణ, వాలయ కమిటీ చైర్మన్ పల్ల రాంరెడ్డి, రుద్రవెల్లి సర్పంచ మన్నె రాజేందర్, నవీన్‌రెడ్డి, నివాస్‌రెడ్డి, ఆంజనేయులు, రాములు, నర్సింహా, జంగయ్య, రాజు, శ్రీధర్, కాటం మైసయ్య, గోపాల్, బాలస్వామి, లింగస్వామి, లింగారెడ్డి, రామకృష్ణ, అశోక్‌రెడ్డి తదితరులున్నారు.



## వైద్య శిబిరాలను సదివనియోగం చేసుకోవాలి

బీబీనగర్, మార్చి 31 ప్రభాతవార్త

జ॥గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ ధర్మా బస్వారెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రాలో సెయింట్ పయస్ ఎక్స్ డిగ్రీ, పిజి కాలేజ్ ఫర్ ఉమెన్స్, ఎన్ఎస్ఎస్ క్యాంపు ఆద్వర్యంలో డా॥మణిరత్నం సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాని న ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, కంటి పరీటలతో పాటు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. రోగ నిర్ధారణకు అనుగుణంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో మొత్తం 120 మంది గ్రామ ప్రజలు వైద్య సేవలు అందించారు. ఎన్ఎస్ఎస్ వాంటీర్లు గ్రామంలోని వృద్దులకు శిబిరానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వాహకులు ప్రీతి, స్వర్ణలత, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.

# కడపగండితండాలో కమ్యూనిటి హాల్ ప్రారంభం

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 31 ప్రభాతవార్త

నారాయణపురం మండలం కడపగండి తండా గ్రామంలో భారత్ వికాస్ పరిషత్ మజాగాన్ డాక్ షిప్ బిల్డర్స్ లిమిటెడ్ ముంబై వారి రూ.12 లక్షల ఆర్థిక సహకారంతో నిర్మించిన కమ్యూనిటి హాల్ భవనాన్ని మజాగాన్ సమస్త ఇండిపెండెంట్ డైరెక్టర్ బైరెశెట్టి మల్లికార్జున్‌రావు, సర్పంచ కరంటోతు సాలా శంకర్, స్వామి ప్రణవశుదాన జ్ఞాన తపస్వితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన భారత్ వికాస్ పరిషత్ రీజినల్ ప్రసిడెంట్ సౌత్ కెవిఆర్.ప్రసాద్, మేనేజర్ ఎం.సచిన్ పి.మానే, ప్రాంతీయ పాటరన సిహెచ్.హనుమంతరావు, స్టేట్ ప్రసిడెంట్ పి.నరేంద్ర కృష్ణ, జనరల్ సెక్రటరీ ఈడి.నాగరాజు, కొమరం బీం బ్రాంచ్ మేనేజర్ సిహెచ్.వెంకటేశం, బి.వెంకటేశంలు పాల్గొని ప్రసంగించారు. ఎ.సత్యం, కార్యక్రమంలో వార్డు సభ్యులు కె.రాము, సోనా, కోమా, బిచ్చ నాయక్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## వైద్య శిబిరాలను సదివనియోగం చేసుకోవాలి

బీబీనగర్, మార్చి 31 ప్రభాతవార్త

జ॥గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ ధర్మా బస్వారెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రాలో సెయింట్ పయస్ ఎక్స్ డిగ్రీ, పిజి కాలేజ్ ఫర్ ఉమెన్స్, ఎన్ఎస్ఎస్ క్యాంపు ఆద్వర్యంలో డా॥మణిరత్నం సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాని న ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, కంటి పరీటలతో పాటు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలను నిర్వహించారు. రోగ నిర్ధారణకు అనుగుణంగా మందులు పంపిణీ చేశారు. శిబిరంలో మొత్తం 120 మంది గ్రామ ప్రజలు వైద్య సేవలు అందించారు. ఎన్ఎస్ఎస్ వాంటీర్లు గ్రామంలోని వృద్దులకు శిబిరానికి సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వాహకులు ప్రీతి, స్వర్ణలత, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులున్నారు.

## సంపూర్ణ ఆరోగ్యానికి సిరి ధాన్యాలు దోహదం

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 31 ప్రభాతవార్త



ఆరోగ్యానికి సిరి ధాన్యాలు ఎంతో మేలు చేస్తాయని ఐసిడిఎస్ నారాయణపురం సెక్టార్ సూపర్‌వైజర్ శ్రీదేవి అన్నారు. మండలంలోని కడపగండితండాలోని అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం పోషన్ అబియాన్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా సిరి ధాన్యాల ప్రదర్శనను నిర్వహించారు. గర్భిణీలు, తల్లులు, పిల్లలు, సిరి ధాన్యాలు, ఆకు కూరలు ప్రదర్శించి గిరిజనులకు వివరించారు. రక్తహీనతను అరికట్టేందుకు ఎంతగానో దోహదపడుతాయన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు, గర్భిణీలు, తల్లులు, పిల్లలు తదితరులున్నారు.

## పెద్దకొండూరులో దివీస్ నిధులతో ప్రహరిగోడ నిర్మాణ పనులు

చౌటుప్పల్, మార్చి 31 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం పెద్దకొండూరు గ్రామంలో దివీస్ యాజమాన్యం సౌజన్యంతో రూ.3.42 లక్షల అంచనా వ్యయంతో ప్రభుత్వ పాఠశాల 40 మీటర్ల ప్రహరిగోడ నిర్మాణ పనులను ఆ గ్రామ సర్పంచ కాయితి రమేష్‌గౌడ్, ఎంపిటిసి బద్దం కొండల్‌రెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం దివీస్ యాజమాన్యం అందిస్తున్న తోడ్పాటు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కవిత, ఉపాధ్యాయులు సుభాషిణి, ఎస్ఎంసి చైర్మన్ సంజీవ దశరథ, దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ తదితరులున్నారు.

## యువత ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగులకు దూరంగా ఉండాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 31 ప్రభాతవార్త

యువత ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎస్ఐ యుగేందర్ ఒక ప్రకటనలో కోరారు. రోజు రోజుకు ఆన్‌లైన్‌లో ఒక్కో రకంగా క్రికెట్ బెట్టింగ్స్ యాప్లు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. ఆఫర్స్, బెట్టింగ్ ఫ్రీ అంటూ యువత ఆకర్షించి వారి జీవితాన్ని నాశనం చేస్తున్నారన్నారు. ఒకసారి ఆడి చూద్దాం అని సరదాగా మొదలుపెట్టిన వీటి బారిన పడిన య ఉవకులు బయటకు రావడం అనేది కష్టతరమైందన్నారు. ఈ బెట్టింగ్స్ అలవాటు పడ్డ వారు అప్పుల పాలు కావడమే కాకుండా చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు దారి తీస్తున్నాయన్నారు. వీటి పట్ల యువత సంపూర్ణ అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు.

# పోషకాహారంతోనే అన్ని రుగ్మతలకు స్వస్తి



నార్కట్‌పల్లి, మార్చి 31 ప్రభాతవార్త

నేటి సమాజంలో పోషకాహారం తీసుకోకపోవడం వల్లనే ప్రజలు అనేక రుగ్మతలను ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం ఆరోగ్యసమాజం కోసమే ఆంగన్‌వాడీల ద్వారా పోషకాహారాన్ని పిల్లలకు, గర్భిణీలకు అదే విధంగా బాలింతలకు అందిస్తుందని గోపలాయిపల్లి సర్పంచ్ గోసుల భద్రాచలం అన్నారు. శుక్రవారం గోపలాయపల్లిలో పోషణ్ పక్వాడా కార్యక్రమానికి ఆమన ముఖ్య అతిథిగా హాజరయి మాట్లాడారు. కార్యక్రమంలో భాగంగా సామూహిక శ్రీమంతాలు, అన్నప్రాసనలు, అక్షరాభ్యాసం కార్యక్రమాలను చేపట్టారు. కార్యక్రమానికి వార్డు సభ్యులు గోదర్ధన్, సూపర్‌వైజర్ సరిత, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాలొగన్నారు. పోషణ్ పక్వాడాలో భాగంగా అక్కెనపల్లి సెక్టార్‌లోని మాధవయడవెల్లి గ్రామంలో శ్రీమంతాలు, చిరుధాన్యాలపై అవగాహన, నక్కలపల్లి గ్రామంలో కిషోర బాలికలకు చిరుధాన్యాలపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో నక్కలపల్లి ఎంపిటిసి కనుకు అంజయ్య, ఉపసర్పంచ్ శ్రీపతి సైదులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ అంజలి అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# మంచి ఫలితాలను సాధించాలి




నార్కట్‌పల్లి, మార్చి 31 ప్రభాతవార్త

పదవతరతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలను సాధించి తమ పాఠశాలకు, గ్రామానికి పేరు తెచ్చి పెట్టి ఉజ్జవ భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని నార్కట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవతరగతి వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ప్రణాళికా బద్దంగా కష్టపడి చదవాలని, 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులకు కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ తరఫున 10,116/- రూపాయలను అందజేస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్లు మునగాల రమ్య శ్రీనివాస్, వెల్లెంల నర్సిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఓరుగంటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు , గ్రామ ప్రముఖులు సోమనబోయిన యాదయ్య, బొడిగె స్వామి, మేడి వెంకన్న, చిరుమర్తి అశోక్, సోమనబోయిన లక్ష్మణ్, బింగి సాయిరాం, విశ్వనాధుల గణేష్, సోమబోయిన స్వామి, చాడ రాజురెడ్డి, చిరుమిర్త నర్సింహ్మా, కల్లూరి లక్ష్మయ్య, మేక జాన్ రెడ్డి, సోమనబోయిన నవీన్, విద్యార్థులు, విద్యార్థినీలు ..తదితరులు పాల్గొన్నారు.

# సహకరించిన వారికి ధన్యవాదములు



నార్కట్‌పల్లి, మార్చి 31 ప్రభాతవార్త

కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన గ్రామ సర్పంచ్ కు మరియు పాలక మండలి సభ్యులకు కతజ్ఞతలు తెలిపారు సామాజిక ఆరోగ్య అధికారి బడుగు శ్రీరాములు. శుక్రవారం నార్కట్‌పల్లి గ్రామపంచాయితీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ దూదిమెట్ల స్రవంతి వెంకన్నను ఆయన ఆరోగ్య సిబ్బందితో కలిసి సన్మానించి మాట్లాడారు. మొత్తం 34 పనిదినాలలో 4631 మందికి దృష్టి పరీక్షలు నిర్వహించి 585 మంది కి దగ్గరి చూపు కళ్ళద్దాలు ఇవ్వడంతో పాటు, 441 మందికి ప్రిస్క్రిప్ట్ కళ్ళ అధ్దాలను ఆర్డర్ చేశామని వాటిలో 226 మందికి సరఫరా చేయగా మిగతావి రాగానే అందజేస్తామని ఆయన అన్నారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన సర్పంచ్, పాలకమండలి, నాయకులు మరియు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# న్యాయవాదుల నూతన కమిటి ఎన్నిక



దేవరకొండ,31మార్చి,ప్రభాతవార్త:

న్యాయవాదుల బార్ అసోసియేషన్ నూతన కమిటిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఎస్. ఉమామహేశ్వర్, ఉపాధ్యక్షులుగా కర్నాటి సురేష్, సహాయ కార్యదర్శిగా ఎండి రియాజొద్దిన్ ,కోశాధికారిగా ఇడం రవికుమార్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా మంటిపల్లి యాదయ్య, మాతంగి సురేష్, కేతావత్ శంకర్‌నాయక్‌లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా వారికి ఎన్నికల అధికారి అశోక్ , సీనియర్ న్యాయవాదులు గాజుల ఆంజనేయులు, షౌకత్ అలీ , ఇంద్రవరప్రసాద్‌లు నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉప్పల రమేష్, మాడెం రాములు, జగదీశ్వర్, శ్రీకాంత్, కోరె శ్రీనివాస్, కిషన్, నక్క వెంకటేష్, నూనె సురేష్, ఎర్ర కృష్ణ, సాయికుమార్, జున్ను ఇద్దయ్య, బొడ్డు ఆంజనేయులు, గణేష్, కొమ్ము రాజశేఖర్, జ్ఞానేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెప్పోత్సవము



చౌటుప్పల్, మార్చి 31 ప్రభాతవార్త

చౌటుప్పల్ పట్టనంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానంలో శ్రీరామ నవమి ఉత్సవాల ముగింపు సందర్భంగా శుక్రవారం తెప్పోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, కౌన్సిలర్ పోలోజు శ్రీధర్‌బాబు, ఆలె నాగరాజు, కాంశెట్టి భాస్కర్‌గుప్తా, సందగళ్ల సతీష్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశం, మాజీ ధర్మకర్తలు గుజ్జుల సురేందర్‌రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణగౌడ్, పస్తం గంగారాములు, కాసుల వెంకటేశం, నల్ల పర్వతాలు, మామిడి శివ, బొడ్డు రాజేందర్‌రెడ్డి, తోర్పునూరి లింగస్వామి, ఆలయ అర్చకులు పెద్ది సుధాకర్‌శర్మ, పెద్ది కిషోర్‌కుమార్‌శర్మ తదితరులున్నారు.

# రేనుబో రిస్టోర్ కోడి పిల్లల పంపిణీ

నార్కట్‌పల్లి, మార్చి 31 ప్రభాతవార్త

పంశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రాయితీ రేనుబో రెస్టోర్ కోడి పిల్లలను శుక్రవారం నార్కట్‌పల్లి మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించి లబ్దిదారులకు అంజేశారు. వ్యవసాయ అనుబంధ రంగాలలో కూడా ప్రభుత్వం ఎన్నో ప్రోత్సాహకాలను అందజేస్తుందని అన్నారు. కార్యక్రమంలో మండల పశువైద్యఅధికారి ఎ.రవి, అమ్మనబోలు పశువైద్యఅధికారి జ్యోష్న, సర్పంచ్‌లు స్రవంతి, సరిత, కొండయ్య, మాధవి, ప్రేమలత, సిబ్బంది సుజాత, అనిత, రాయిజ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం

నకిరేకల్, మార్చి 31, ప్రభాతవార్త :



నకిరేకల్ సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో నకిరేకల్ మండల స్థాయిలో వివిధ కేటగిరిల కింద ఎంపికైనా గ్రామ పంచాయితీలకు సర్పంచులకు జాతీయ పంచాయితీ అవార్డుల ప్రధానోత్సవం పురస్కరించుకొని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అవార్డులను ప్రధానం చేసి ఘనంగా సన్మానించారు. నకిరేకల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1977 78 ఎస్‌ఎస్‌సి పూర్వ విద్యార్థుల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించి అనంతరం ఆడిటోరియం పున:నిర్మాణము కొరకు పాఠశాల అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థికంగా సహకరించిన దాతలకు సన్మానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై సన్మానించారు.

# తుల్జాభవాని అమ్మవారిని దర్శించుకున్న బిల్యానాయక్

చందంపేట,31మార్చి,ప్రభాతవార్త:



నేరుడుగొమ్ము మండల పరిధిలోగల పెద్దమునగాలి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ తుల్జాభవాని అమ్మవారిని టిపిసిసి మెంబర్ బిల్యానాయక్ శుక్రవారం దర్శించుకుని పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. స్థానిక ప్రజలు, తండావాసుల ఆహ్వానం మేరకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసినట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి జీవన్ భగత్, బచ్చపూరం మాజి ఎంపిటిసి సోమాని చందర్, చింటు, రవిందర్, వినోద్, హరినాయక్, పికె మల్లేపల్లి సర్పంచ్ అమర్నాథ్ గౌడ్, జైపాల్ నాయక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## లింగమంతులస్వామి ఆలయ అభివృద్ధి కి విరాళం



పెద్దఅడిశర్లపల్లి,మార్చి31,ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని నూతనంగా నిర్మిస్తున్న శ్రీ లింగమంతులస్వామి దేవాలయ అభివృద్ధికి 59 వేల రూపాయలు విరాళంగా యాదాద్రి ఇన్ఫ్రా చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముచ్చర్ల శ్రీకాంత్ యాదవ్ శుక్రవారం నాడు తన కార్యాలయంలో ఆలయ కమిటి సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలు భగవంతున్ని భక్తి శ్రద్ధలతో కొలిచి నిత్యం పూజలు చేయాలని అన్నారు. గుడి నిర్మాణాంలో నేను కూడా భాగస్వామ్యం కావడం నాకు చాల సంతోషంగా ఉందని అన్నారు. మండల కేంద్రంలో యాదవులు లింగమంతుల స్వామి దేవాలయం నిర్మాణం చేపడుతున్న వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బోల్లిగోర్ల కొండల్ యాదవ్, పిల్లి రామయ్య యాదవ్, గోర్ల రాంబాబు యాదవ్, కట్టెబోయిన శ్రీనయ్య తదితరుల పాల్గొన్నారు.

## పోషకాలను వినియోగించుకోవాలి



హాలియా, ప్రభాతవార్త, మార్చి 31:

స్థానికంగా దొరికే పోషకాలను వినియోగించుకోవాలని హాలియా మున్సిపాలిటీ చైర్‌పర్సన్ వెంపటి పార్వతమ్మశంకరయ్య, సీడీపీవో గంధం పద్మావతిలు తెలిపారు. ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల 1,2 అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్వాడా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈసందర్భంగా స్థానికంగా దొరకిప జొన్నలు, రాగులు, సజ్జలు, నువ్వులు, చిరుధాన్యాలు గురించి, అవి తీసుకోవడం వల్ల ఫైబర్ ఐరన్ ఎక్కువగా ఉంటుందని ఎలాంటి రక్తహీనతకు గురికాకుండా ఉంటారని తెలియజేశారు. చిరుధన్యాలు, పండ్లు, కూరగాయాలు, అకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని, దీని వల్ల ఎలాంటి అనారోగ్యనికి గురికాకుండా ఉంటారని తెలిపారు. ప్రతి ఒక్కరూ కిచెన్ గార్డెన్ పెట్టుకొని అకుకూరలు, కూరగాయలు, ఔషద మొక్కలు పెరటితోటలో పెంచుకోవాలని మందు లేకుండా పండించుకొని తినడం వల్ల అరోగ్యంగా ఉంటారని, అలాగే పరిశ/భ్రమైన తాగునీరు, హ్యాండ్ వాస్ గురించి తల్లులకు తెలియజేశారు. అనంతరం తల్లులు, పిల్లలతో ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ పిల్లి చంద్రకళఅంజనేయులు, మెప్మా డిపార్ట్‌మెంట్ వసంత్‌కుమార్, అర్‌పీలు సుజాత, అస్సు, విజయ, అంగన్‌వాడీ టీచర్స్ సుజాత, మంజూల, కవిత, హనిమీ, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## పార్థివ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే



హాలియా, ప్రభాతవార్త, మార్చి 31:

హాలియా మున్సిపాలిటీ 3వ వార్డులకు చెందిన సింగిరాల శశికుమార్ అనారోగ్యంతో మృతి చెందడంతో శుక్రవారం ఎమ్మెల్యే నోముల భగత్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాడ సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా నల్లగొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్‌యాదవ్ శశికుమార్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, నల్లగొండ సుధాకర్, అన్నెపాక శ్రీనివాస్, అనుముల ఏడుకొండలు, సురభి రాంబాబు, దొరేపల్లి వెంకన్న, అన్వరుద్దీన్, బుర్రి మొగులయ్య, రావులపాటి ఎల్లయ్య, సైదాచారి, పుట్టపాక కళ్యాణ్, అశోక్, బొంగరాల ఏసురాజు, లింగాల మహేష్, చంద్ర, కిషోర్ పాల్గొన్నారు.

## ఒలంపియాడ్‌లో కృష్ణవేణి ప్రతిభ



హాలియా, ప్రభాతవార్త, మార్చి 31:

హాలియా మున్సిపాలిటీలోని కృష్ణవేణి పాఠశాలకు చెందిన విద్యార్థులు శ్రీనివాస రామానుజన్ సైన్స్, మ్యాథ్స్ ఒలంపియాడ్ వారు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈసందర్భంగా శుక్రవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ నిమ్మల లక్ష్మారెడ్డి ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్స్‌లను ప్రధానం చేసి అభినందించారు. భవిష్యత్‌లో జరిగే అన్ని పోటీ పరీక్షల్లో రాణించాలని అక్షాక్షించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టుదలతో చదివి ఉత్తమ మార్కులు సాధించాలి



హాలియా, ప్రభాతవార్త, మార్చి 31:

విద్యార్థులు పట్టుదలతో చదివి ఉత్తమ మార్కులు సాధించి తల్లితండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్ అన్నారు. శుక్రవారం అనుముల మండలం చల్మారెడ్డిగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉమ్మడి నల్లగొండ జిల్లా పీఅర్‌టీయు మాజీ అధ్యక్షులు కోమటిరెడ్డి నర్సింహారెడ్డి సహకారంతో అయన పుట్టిన రోజు సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసి అనంతరం ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశం పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల ఉచిత సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూఇచంచారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దాసా వెంకన్న, ఉపాధ్యాయులు అకురాతి అమృతయ్య, పల్‌రెడ్డి నిర్మల, మందా సైదులురావుగౌతమన, వడ్త్యా సునీత, గార్లపాటి శ్యామలాదేవి, తీగల మల్లీఖార్జున్, కొరేపాక చంద్రకళ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ కొరేపాక చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్‌అర్‌ఐ నవీన్‌కు సన్మానం



హాలియా, ప్రభాతవార్త, మార్చి 31:

అనుముల మండలం పాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సంబంధించిన వాల్ ఫెయింటింగ్ వేయించిన ఎన్‌అర్‌ఐ ఓరుగంటి నవీన్‌ను శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మద్దెల ప్రసాద్, ఉపాధ్యాయులు, సర్పంచ్ బిల్లకంటి లక్ష్మమ్మ శ్రీనివాస్‌లు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి ఉన్నతమౌఐన స్థానాలకు చేరుకవాలని , పాఠశాలలో ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నట్లైతే తెలియజేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, శ్రీనివాస్, పూజిత, అంగన్‌వాడీ టీచర్ జయమ్మ, గ్రామస్థులు జక్కల శ్రీనివాస్, మామిడి శంకర్, సైదులు, వెంకటయ్య, అశోక్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

**హాలియా,ః** దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతి పేదవాడికి స్పష్టమైన కంటిచూపు అందించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. శుక్రవారం హాలియా మున్సిపాలిటీ 6వ వార్డులో కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతు ఇట్టి అవకాశాన్ని ప్రజలు వినియోగించుకొని శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో

## పోషకాహారంతో తల్లిబిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం



మాడ్గులపల్లి, మార్చి 31 ప్రభాతవార్త

పోషకాహారం తీసుకోవడంతో తల్లిబిడ్డలకు సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఆగామోత్కూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ అగా అబ్జాల్ అంగన్వాడీ సూపర్‌వైజర్ రజనిలు అన్నారు. శుక్రవారం మాడ్గులపల్లి మండలం అగా మోత్కూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గ్రామానికి చెందిన అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ అభియాన్ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాలైన జొన్నలు, సజ్జలు, రాగులు, కొర్రలు, పప్పు ధాన్యాలు వేరుశనగ, నువ్వులు తదితర వాటిని ఆహారంలో తీసుకొని రోగాల నుండి కాపాడుకోవాలని అన్నారు. జంక్ ఫుడ్స్ పిజ్జా బర్గర్ నూడిల్స్‌కి దూరంగా ఉండాలని చూసుకోవాలని కోరారు. మహిళలు కిషోర్ బాలికలు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో దామరచర్ల ప్రాజెక్ట్ అగామోత్కూర్ సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ సిబ్బందితోపాటు షాకిరా బాను, మిర్యాల హేమలత, అవిరేండ్ల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతోనే రక్తహీనత నివారణ



వేములపల్లి, మార్చి 31 ప్రభాతవార్త

గర్భిణీలు, బాలింతలు చిన్నారులతోపాటు కిషోర బాలికలు తప్పనిసరిగా పౌష్టికాహారం తీసుకుని రక్తహీనతను నివారించాలని ఎంపిపి పుట్టల సునీత అన్నారు. శుక్రవారం మండలంలోని శెట్టిపాలెం గ్రామంలో నిర్వహించిన పోషక్ అభియాన్ కార్యక్రమంలో జడ్‌పిటిసి ఇరుగు మంగమ్మతో కలిసి మాట్లాడారు. చిరుధాన్యాలు, ఆకుకూరలు, పాలువంటి పౌష్టికాహారాన్ని తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలకు వివరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మజ్జిగపు పద్మ, ఎంపిటిసి పల్లా వీరయ్య, ఉప సర్పంచ్ మట్టమ్మ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సునీత, హెల్త్ సూరర్వైజర్ శాంతమ్మ, ఎఎన్ఎం ప్రమీల, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, తల్లులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

## ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్‌గా బ్రహ్మాచారి

నాగార్జునసాగర్, మార్చి 31 ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎస్పీఎఫ్ అడిషనల్ కమాండెంట్‌గా బ్రహ్మాచారి శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కమాండెంట్‌గా పనిచేసిన చంద్రశేఖర్ బదిలీ కావడంతో బ్రహ్మాచారి బాధ్యతలు సీ ్వకరించారు. వీరు సాగర్ ప్రధాన కార్యాలయంలో ఉంటూ నాగార్జు నసాగర్, శ్రీశైలం, మిర్యాలగూడలో ఉన్న ఎస్‌పిఎఫ్ యూనిట్లను పర్యవేక్షించ నున్నారు. బాధ్యతలు స్వీకరించిన కమాండెంట్ బ్రహ్మాచారికి ఎస్పీఎఫ్ఆర్ఐ భాస్కర్, జెన్కోఆర్‌ఐలు పుష్పగుచ్చాలతో స్వాగతం పలికారు.



మున్సిపాల్ చైర్‌ఫర్సన్ సలహాదారులు వెంపటి శంకరయ్య, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కమీషనర్ వీరారెడ్డి, కౌన్సిలర్ గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్, మార్కెట్ డైరెక్టర్ సురభి రాంబాబు, దొరేపల్లి వెంకన్న, షేక్ అన్వరుద్దీన్, సైదాచారి, అఖిల్ పాల్గొన్నారు.

# రైల్వే అండర్పాస్ నిర్మాణం పూర్తి చేయాలి

**ఆలేరు, మార్చి 31, ప్రభాతవార్త:**

ఆలేరు మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం కారణంగా గత నాలుగు సంవత్సరాలుగా అసంపూర్తిగా రైల్వే అండర్పాస్ నిర్మాణం పూర్తి చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు శ్రీ పివి శ్యాంసుందర్‌రావు ప్రారంభించారు. ప్రత్యేక ఆహ్వానితులుగా మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్, హరి శంకర్‌గౌడ్, వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో పివి శ్యాం సుందర్‌రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం



చేయవలసిన అండర్ బ్రిడ్జిని పూర్తి చేసి నాలుగు సంవత్సరాలు పూర్తయిన దీనికి అప్రోచ్ రోడ్డు నిర్మించలేకపోయినా స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా వైఫల్యం చెందారు. అయినా ఇక వదిలిపెట్టేది లేదు ఇది పూర్తిగా నిర్మాణం అయ్యేంతవరకు ఈ ఉద్యమాన్ని కొనసాగిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మెల్యే సమస్యను పరిష్కరించకపోతే ఆమరణ నిరాహార దీక్షకు సైతం వెనకాడేది లేదని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాఘవుల నరేందర్, జిల్లా శక్తి కేంద్రాల ఇంచార్జి రాజశేఖర్‌రెడ్డి, జిల్లా నాయకులు తునికి దశరథ, పసుపు నూరి వీరేశం, సముద్రాల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కటకం రాజు, ఉపాధ్యక్షులు జట్ట సిద్దులు, కల్లెం రాజు, ఎనగందుల రమేష్, పగడాల శ్రీనివాస్, మిట్టపల్లి బాస్కర్‌గౌడ్, సతీష్‌గౌడ్, నంద గంగేష్, వస్పం ఆంజనేయులు, వద్దేమాన్ కిషన్ నరసింహారెడ్డి, అయిలి సందీప్, కూడికల మురళి, పూల హనుమంతు కటకం వెంకటేష్, ఎగ్గిడి సిద్దులు, శంకర్, ముత్యాల శ్రీనివాస్, వికలాంగులు, వృద్దులు, ప్రజలు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ కమిటీ ప్రమాణస్వీకారం



**ఆలేరు, మార్చి 31, ప్రభాతవార్త:**

ఆలేరు పట్టణ కేంద్రంలో ఆలేరు బార్ అసోసియేషన్ ఎలక్షన్ అధికారి తుంగ హరికృష్ణ, శ్రీహరి ఆధ్వర్యంలో రావుల రవీందర్‌రెడ్డి బార్ అధ్యక్షునిగా దప్పు వీరస్వామి, ఉపాధ్యక్షుడిగా గొట్టిపాముల సాయి కృష్ణ, జెనరల్ సెక్రెటరీగా ఎర్ర గుంట్ల కిరణ్ జాయింట్ సెక్రెటరీగా, బోయిని హన్మంతు కోశాదికారిగా, సంతోష గేమ్స్ అండ్ కల్చరల్ సెక్రెటరీగా, ఎండీ చందపాష ఎక్టిక్యూటివ్ మెంబర్‌గా శుక్రవారం రోజున నూతన ప్రమాణ స్వీకారోత్సవం చేశారు.

## పౌర హక్కుల పట్ల బాధ్యత కలిగి ఉండాలి

**నూతనకల్, మార్చి 31, ప్రభాతవార్త:**



పౌర హక్కుల పట్ల ప్రతి ఒక్కరు బాధ్యత కలిగి ఉండాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం ఎస్సీ కాలనీలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవంలో మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ హక్కులను వినియోగించుకుంటూ ఇతరుల హక్కులకు భంగం కలగకుండా స్నేహభావంతో మెలుగుతూ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తీగల కరుణశ్రీ గిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల మల్లారెడ్డి, తహశీల్దార్ జమీరుద్దీన్, డిటీ శ్రీధర్, మండల వైద్యాదికారి కీసర ఆశ్రితరెడ్డి, ఎంపీఓ శశికళ, ఆర్ఐ సుప్రజా, ఏపీఎం కరుణాకర్, అంగన్వాడీలు, రేషన్ డీలర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 3 నుంచి హాత్ సే హాత్ జోడో యాత్ర

**నూతనకల్, మార్చి 31, ప్రభాతవార్త:**



ఈ నెల మూడవ తారీకున జరిగే హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం పార్టీ సమావే శంలో మాట్లాడుతూ హాత్ సే హాత్ జోడో యాత్ర సోమవారం మండల కేంద్రంలో ప్రారంభమవుతుందని పార్టీ శ్రేణులు కార్యకర్తలు అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మహేశ్వర చంద్రకళ వెంకన్న, జిల్లా కాంగ్రెస్ నాయకులు కల్లెం కృష్ణారెడ్డి, తీగల గిరిధర్‌రెడ్డి, స్థానిక గ్రామశాఖ అధ్యక్షులు బొడ్డుపల్లి అంజయ్య, ఆయా గ్రామాల గ్రామశాఖ అధ్యక్ష కార్యదర్శులు, మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మోడీ ప్రభుత్వం గద్దెదిగడం ఖాయం

**పెన్‌పహాడ్, మార్చి 31, ప్రభాతవార్త:**



ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వం గద్దె దిగడం ఖాయమని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అన్నారు. శుక్రవారం జీపు ప్రచార జాత పెన్‌పహాడ్‌కు చేరుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు తను చేసిన ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా నిలబెట్టుకోలేకపోయిందన్నారు. ఈ ప్రభుత్వాన్ని నిలదీయడం కోసం ఏప్రిల్ 5న ఢిల్లీలో నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా అధ్యక్షులు రాంబాబు, రణపంగా కృష్ణ, గుంజ వెంకటేశ్వర్లు, పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దనియాకుల శ్రీను, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

### విద్యుత్ లైట్లు వెలగక అంధకారంలో హాలియా మున్సిపాలిటీ

**హాలియా, ప్రభాతవార్త, మార్చి 31:**

నాగార్జునసాగర్ నియోజకవర్గ కేంద్రమైన హాలియా మున్సిపాలిటీలో ఎంతో అర్భాటంగా ప్రారంభించిన విద్యుత్ లైట్లు గత కొంత కాలంగా వెలగకపోవడంతో హాలియా పట్టణంలో అంధకారం నెలకొని ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని బీజేపీ రాష్ట్ర నాయకులు రిక్కల ఇంద్రసేనారెడ్డి ఆరోపించారు. శుక్రవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా అర్భాటంగా హాలియాలో విద్యుత్ లైట్లను ఎమ్మెల్యే భగత్ ప్రారంభించిరాన, గత కొంత కాలంగా విద్యుత్ లైట్లు వెలగకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్‌పర్సన్, కమీషనర్ పట్టించుకోవడం లేదన్నారు. హాలియాలో విపరీతంగా ఇంటి పన్నులు పెంచారని, డ్రైనేజీలు, అంతర్గత రహదారి, తాగునీటి వంటి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై త్వరలోనే మున్సిపాలిటీ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్రమాన్ని బీజేపీ చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించినట్లు తెలిపారు. సమావేశంలో జలపాటి రాఘవేంద్ర, కంపసాని వెంకన్న, కాళ్ల సైదులు, బైరు శ్రీకాంత్, బుయ్య రామాంజి, దాయపు శివ ఉన్నారు.

## బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలి: పటేల్



**పెన్‌పహాడ్, మార్చి 31, ప్రభాతవార్త:**

జూటా మాటలతో మోసం చేసి గద్దెనెక్కిన తెలంగాణ రాష్ట్ర బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో గద్దెదించాలని కాంగ్రెస్ రాష్ట్ర టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి కోరారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు సూర్యాపేట నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు చేపట్టిన హాత్ సే హాత్ జోడో మహాపాదయాత్ర శుక్రవారం మండల పరిధిలోని పొట్లపహాడ్, నాగులపాటి అన్నారంలో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలు ఎక్కడ కూడా చివరి వరకు చేరలేదని డబుల్ బెడ్‌రూం మండలంలో సింగారెడ్డిపాలెం, చీదెల్లకు గ్రామాలకు మాత్రమే పరిమితమై య్యాయని, చీదెల్ల గ్రామంలో శిలాఫాలకు చేరేయని ఆరోపించారు. ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బచ్చుపల్లి నాగేశ్వర్‌రావు, బెల్లంకొండ శ్రీరాములు, కుందూరు వెంకటరెడ్డి, యాట ఉపేందర్, సురేందర్‌రెడ్డి, సంజీవరెడ్డి, శ్రీనివాస్, మట్టయ్య, బంటు చొక్కయ్య, పాలవరపు వేణు స్వామినాయుడు, గోపాల్‌రెడ్డి, నామా ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

## అంధత్వ నివారణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



**తుంగతుర్తి, మార్చి 31, ప్రభాతవార్త:**

అంధత్వ నివారణ కోసం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పనిచేస్తుందని దీనికోసమే కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టారని ఉమ్మడి జిల్లా డీసీసీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్యలు అన్నారు. శుక్రవారం సంఘం గ్రామంలో రెండో విడత కంటి వెలుగును ప్రారంభి మాట్లాడుతూ 50 సంవత్సరాలు దాటిన వారందరికీ కంటి చూపు సమస్య ఏర్పడుతుందని దీంతో వారు ప్రైవేట్ కంటి డాక్టర్లను సంప్రదించడం వల్ల ఆర్థికంగా ప్రజలు నష్టపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఏశమల్ల సుశీలసామెల్, ఎంపీటీసీ కలకోట్ల ఎలేజర్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, మాజీ వైస్ ఎంపీపీ దొంగరి శ్రీను, పంచాయితీ కార్యదర్శి కాంపాటి శేఖర్, ఉపసర్పంచ్ జటంగి అనిత లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలి



**డిండి, మార్చి 31, ప్రభాతవార్త:**

ప్రభుత్వం గర్భిణీలు బాలింతలు చిన్నారుల సంక్షేమం కోసం అంగన్వాడీల ద్వారా అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మాదవరం సునీత జనార్దన్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పౌష్టికాహారం అవసరమన్నారు. చిరుదాన్యాల వంటకాలు తీసుకుంటే వాటిల్లో ఖనిజలవణాలు అందుతాయన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలకు ఎంతో ప్రయోజనం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాదికారి శైలి స్థానిక సర్పంచ్ మేకల సాయమ్మ, కాశన్న, ఎంపీటీసీలు ఏటి రాధిక కృష్ణ, బుషిపాక వెంకటయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రేణుక అంగన్వాడీ సిబ్బంది, చంద్రకళ, లావణ్య ఆశా వర్కర్లు జ్యోతి, సరిత, శ్రీదేవి, ఏఎన్ఎంలు రుక్సానా స్టాఫ్ నర్సులు పాల్గొన్నారు.

## చిన్నారులకు చేయూత



**మోతె, మార్చి 31, ప్రభాతవార్త:**

మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన ఒర్సు రాయుడు దేవి దంపతులు జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో అనాథలైన పిల్లలకు మా వంతు సహకారం అందిస్తామంటూ ముందుకు వచ్చారు. టీఎస్ యుటీఎఫ్ మోతె మండల కమిటీ వారు శుక్రవారం రూ. 25 వేలను పిల్లల అకౌంట్లో ఫిక్స్‌డిపాజిట్ చేశారు. వీరికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు చింతారెడ్డి వీరారెడ్డి, బండిపాపిరెడ్డి, జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ పల్లె అనిల్ కుమార్, మండల అధ్యక్షులు ఎలే సీనయ్య, ప్రధాన కార్యదర్శి దామళ్ల నరేందర్, ఉపాధ్యక్షులు సాయి శ్యామ్, చిట్యాల ఉపేందర్ పలేటి ప్రసాద్, గ్రామ సర్పంచ్ ఆంగోత్ నాగు నాయక్, ఎంపీటీసీ కవిత మహేందర్, గ్రామశాఖ అధ్యక్షులు సాజ్యా నాయక్, దేవా నాయక్, యూత్ అధ్యక్షులు శోభన్, ఆంగోత్ రవి, నాగుల మీర, యూత్ సభ్యులు, పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి

**సూర్యాపేట, మార్చి 31, ప్రభాతవార్త:**

విద్యుత్ షాక్ తగిలి గేదె మృతి చెందిన సంఘటన శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని బీబీగూడెం తండలో చోటుచేసుకుంది. దరావత్ హర్య రోజు లాగానే పశువులను తోలుకొని మేత కోసం గేదెలను తీసుకెళ్లాడు. ప్రమాదంగా వేలాడుతున్న విద్యుత్‌తీగలు తగిలి షాక్‌తో గేదె అక్కడిక్కడే మృతి చెందింది. విద్యుత్ అధికారులకు ప్రమాదంగా విద్యుత్ తీగలు ఉన్నాయని రైతులు చెబుతున్నా పట్టించుకోలేదని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే గేదె మరణించిందని ఆయన ఆరోపించారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి హుండీ ఆదాయం రూ.1,23,89,437

**యాదగిరిగుట్ట ప్రభాతవార్త:**



శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహ స్వామివారి 15 రోజుల హుండీ ఆదాయం కొండ కింద గల సత్యనారాయణ స్వామి వ్రత మండపంలో ఆలయ అధికారులు, సిబ్బందితో శుక్రవారం లెక్కించారు. ఈ సందర్భంగా దేవ స్థానం అదికారులు మాట్లాడుతూ .. హుండీ ఆదాయం రూ. 1,23,89,437 ( అక్షరాల ఒక కోటి ఇరవై మూడు లక్షల ఎనభై తొమ్మిది వేల నాలుగు వందల ముప్పై ఏడు రూపాయలు) వచ్చిందని, వీటిలో మిశ్రమ బంగారు 63 గ్రాములు, మిశ్రమ వెండి 1.970 కీలో గ్రాములు, విదేశీ నగదు అమెరికా డాలర్లు 1,566, యూఏఈ దిరామ్స్ 20, ఆస్ట్రేలియా డాలర్స్50, కెనడా డాలర్స్ 100, క్వార్టర్ రియాల్స్ 2, నేపాల్ రూ.5, న్యూజిలాండ్ డాలర్స్ 5 ఆదాయం వచ్చినట్లు వెల్లడించారు.

## రేణిగుంటలో చిరుధాన్యాలపై అవగాహన

**రాజాపేట ప్రభాతవార్త:**



పోషన్ పక్వాడలో భాగంగా రాజాపేట సెక్టర్‌లోని రేణిగుంట గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమణ మాట్లాడుతూ.. ఈనాటి మహిళలందరికీ ఎక్కువ శాతం రక్తహీనతతో బాధ పడుతున్నారని, అందరూ రక్తహీనతను అధిగమించి ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతిరోజు తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలకు ప్రాధాన్యత ఇవ్వాల్సి న అవసరం ఎంతైనా ఉందని అన్నారు. గ్రామపంచాయతీ సెక్రటరీ బిర్రు పవన్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ పెరటి తోటలో ఆకు కూరలు, కూరగాయల మొక్కలను పెంచుకొని ప్రతిరోజు తాజా ఆకుకూరలను, కూరగాయాలను వంటలో వాడాలని మహిళలందరికీ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఎంపీటీసీ బొద్దుల మౌనిక నగేష్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు అంగనాన్వడీ సేవలను వినియోగించుకోవాలని, కేంద్రం ఇచ్చే విలువైన పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లులకు సూచించారు. అనంతరం అంగన్వాడీ టీచర్లు జ్యోతి, దేవిక వేల్ బేబీ షో నిర్వహించి సేవను అందుకొని పూర్తి ఆరోగ్యవంతులుగా ఉన్న పిల్లలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బూరుగురాని, తల్లులు, పిల్లలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**



భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని డై హౌస్ శుక్రవారం 13వ వార్డు కంటి వెలుగు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు వియలక్ష్మి హాజరై కంటి వెలుగు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం ఈ శిబిరం ద్వారా పూర్తిస్థాయి కంటికి సంబంధించిన వైద్య పరీక్షలతో పాటు అద్దాలను పంపిణీ చేస్తున్నారని, ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ బత్క లింగస్వామి, బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు సీత వెంకటేష్, కౌన్సిలర్ గుండు మధు, భోగభానుమతి, పట్టణ కార్యదర్శి సీత శ్రావణ్‌కుమార్, 13వ వార్డు బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగూరి పెంటయ్య, యువజన నాయకులు వేముల సుమన్, బస్తీ దావకాన వైద్యాధికారి ఉమారాణి, క్యాంపు కోఆర్డినేటర్ ఆర్.లక్ష్మన్, ఆరోగ్య కార్యకర్తలు లతా, జానకి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విఫ్ సునీతామహేందర్‌రెడ్డి

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**



మండలంలోని పల్లెపహాడ్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విఫ్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులు పల్లెపహాడ్ గ్రామానికి చెందిన కొత్తపెల్లి రాములు రూ.13,500, రాయిపల్లి గ్రామానికి చెందిన మల్లెల సత్తమ్మ రూ.60వేలను గ్రామ శాఖ అధ్యక్షులు కాలే మల్లేష్, పంజాల మల్లేశం గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ అందించారు. ఈ కార్యక్రమంలో మండల సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేశం గౌడ్, మండలరైతు బంధు సమితి కో ఆర్డినేటర్ యాస ఇంద్రారెడ్డి, జిల్లా రైతుబంధు డైరెక్టర్ కోరే భిక్షపతి, మోత్కూర్ మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరధ గౌడ్, రాయిపల్లి గ్రామ సర్పంచ్ పంజాల సుమతి శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, గొడ్డేటి శ్రీనివాస్ యాదవ్, మాజీ ఎంపీటీసీ సుంకరి పరుశరాములు, కొత్తపెల్లి పెంటయ్య, వార్డు మెంబర్లు సూగూరి సోమన్న, మిరియాల బీరయ్య, గజ్జెల్లి పరశురాములు, టీఆర్ఎస్‌వీ సెక్రెటరీ జనరల్ గజ్జెలి మహేష్, కొత్తపెల్లి నర్సయ్య, అల్లంశెట్టి పరశు రాములు, లక్కర్స్ సత్య నారాయణ, బెజ్జరబోయిన సత్య నారాయణ, ముద్దసాని అంజయ్య గౌడ్, జట్ట ధనుంజయ బొక్క వెంకటరెడ్డి, వెంకటేష్, చంద్రయ్య, యాదయ్య, రాజ్యలక్ష్మి, మొగలగాని అంజయ్య, కోల సత్తయ్య, ఆకుల వెంకయ్య, అల్లంశెట్టి సురేష్, గజ్జెల్లి యాదగిరి, కోలు ఉప్పలయ్య, కాలే మల్లేష్, యూత్ ఉపాధ్యక్షుడు సుంకరి ప్రవీణ్, కొత్తపెల్లి వెంకటేష్, జంపాల మచ్చగిరి, దశరధ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**



భూదాన్ పోచంపల్లి పురపాలకక కేంద్రంలోని పోచంపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అర్ధ వార్షిక సర్వసభ్య సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం రైతులకు సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వం దేనని ఆయన అన్నారు. 24 గంటల నాణ్యమైన విద్యుత్, రైతుబంధు, రైతు బీమా లాంటి ఎన్నో ఎన్నో పథకాలతో రైతును రాజును చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ప్రాథమిక వ్యవసాయం సహకార సంఘం గడిచిన యాసంగిలో రైతుల వద్ద సుమారు రెండు లక్షల నాలభై వేల క్వింటాల ధాన్యం సేకరణతో 50 కోట్ల టర్నవ సాధించిందని ఆయన తెలిపారు. సహకార సంఘం ద్వారా ఇప్పటికే 4.5కోట్ల రుణాలను అందించడమే కాకుండా యూరియా బస్తాలు అమ్మకం ద్వారా 15 కోట్లు టర్నవర్ సాధించిందని ఆయన తెలిపారు. రైతుల సహకారంతో సంఘాన్ని రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాడుగుల ప్రభాకర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ పాత వెంకటేష్ యాదవ్, వైస్ చైర్మన్ సామ మోహన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ రావుల శేఖర్‌రెడ్డి, జిల్లా డైరెక్టర్ గోరంటి శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు సామ రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహేష్ గౌడ్, డైరెక్టర్లు మద్ది చంద్రారెడ్డి, నల్ల కృష్ణమ్మ, రామసాని చంద్రశేఖర్‌రెడ్డి, సిద్దగొని రాజ మల్లేష్ గౌడ్, కంబాల పల్లి సత్తయ్య, కుసుకుంట్ల అలివేలు మంగ, ఏనుగు శ్రీనివాస్‌రెడ్డి, ఎడ్ల సహదేవ్, సీఈఓ బాల్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గోపరాజుపల్లి గ్రామ అభివృద్ధిని ఓర్వలేక అసత్య ప్రచారం

**వలిగొండ ప్రభాతవార్త:**



మండలంలోని గోపరాజుపల్లి గ్రామానికి అభివృద్ధి జరగడం గుర్తించి ఉత్తమ అవార్డు రావడంతో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అభివృద్ధిని అడ్డుకుంటూ అసత్య ప్రచారం చేయటం ఏమిటని సర్పంచ్ కీసర్ల ఉపేంద్ర సత్తిరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. ఎమ్మెల్యే పైళ్ల సహకారంతో గ్రామంలో 99శాతం సీసీ రోడ్లు వేశామని, మిగిలిన 1 శాతం కూడా అగ్రిమెంట్ అయిందని, త్వరలో పూర్తి చేస్తామని, గ్రామంలో ఒక్క మట్టి రోడ్డు లేకుండా అవు తుందని, సీసీ రోడ్లకు మొత్తం రూ.65లక్షలు ఖర్చు కాగా ఇకా రూ.25లక్షలు మంజూరు చెయడం జరిగిందని, అండర్ గ్రౌండ్ డ్రైనెజీకి రూ.14లక్షలు ఖర్చు చేశాం, రూ.18లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మించామని తెలిపారు. చిత్తపురం నుండి గోపరాజుపల్లి వరకు రూ.1.20లక్షలతో బీటీరోడ్డు వెయించడం జరిగిందని, ఎన్నాడు లేని అభివృద్ధి కేవలం 4 సంవత్స రాలలో చేయడంతోనే అవార్డు అందు కోవడం జరిగిందని అన్నారని, కమ్యూనిటీ హాల్స్, ప్లే గ్రౌండ్ నిర్మాణానికి ప్రత్యేక స్థలం లేక ఇబ్బందలు పడుతుంటే డంపింగ్ యార్డు, నర్సరీ ప్రక్కన ఉన్న ప్రభుత్వ భూమి నుండి అభివృద్ధి గిట్టనివారు బాట కావాలని అడగడం హాస్యస్పదంగా ఉందని అన్నారు. వారికి బాట ఇవ్వనందుకే అసత్య ప్రచారం చేస్తున్నారు అని అన్నారు. ఒక ప్రక్క గ్రామ అభివృద్ధికి స్థలం లేక బాధపడుతుంటే దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ

**తుర్కపల్లి ప్రభాతవార్త:**



ఆలేరు నియోజకవర్గం తుర్కపల్లి మండలం బాబుల్ నాయక్ తండాచీ(పర్రెబాయి తండా)లో ఎస్డీఎఫ్ నిధుల నుండి సిసి రోడ్ల పనులను శుక్రశారం ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రుస్తాపూర్ ఎంపీటీసీ ధనావత్ మోహన్‌బాబు నాయక్, సర్పంచ్ మాడోత్ రమేష్ నాయక్, మాజీ ఎంపీటీసీ మాడోత్ ధర్మ నాయక్, ఉపసర్పంచ్ మౌర్య తరాబాయి, వార్డు మెంబర్ సంతోష, మౌర్య రాజేందర్, పంచాయతీ కార్యదర్శి సందీప్‌రెడ్డి, శివ, దేవుసింగ్, అమ రేందర్, రాంసింజ్, శివ, బాళోజి, సుందర్ సింగ్, చందర్ సింగ్, శంకర్, పందు రాజేష్, బాబు, హేమసింగ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రఘునాధపురంలో పోషణ పక్వాడ కార్యక్రమం

**రాజాపేట ప్రభాతవార్త:**

పోషణ పక్వాడలో భాగంగా బొందుగుల సెక్టార్‌లోని రఘునాథపురం గ్రామంలో శుక్రవారం చిరుధాన్యాల ప్రదర్శన ఏర్పాటు చేసి వాటి యొక్క ప్రాముఖ్యతను సూపర్వైజర్ ఆండాలు వివరించారు. ప్రతిరోజు చిరుధాన్యాలను ఆహారంలో తప్పకుండా తీసుకోవాలని చెప్పారు. ఇందులో భాగంగా ఐసిడిఏ సూపర్వైజర్ ఆండాలు, గ్రామ సర్పంచ్ శ్రవణ్‌కుమార్, గ్రామ ఎంపీటీసీ బుడిగ రేణుక పెంటయ్య, ఎమ్మార్ై ప్రభుదాసు, గ్రామ సెక్రటరీ పవన్‌కుమార్, గ్రామ వార్డు మెంబర్స్, గ్రామంలోని తల్లులు, యువకులు, పెద్దలు, గ్రామంలోని ఆశ వర్కర్లు, అంగన్వాడీ ఆయాలు, పిల్లలు, గ్రామంలోని గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.



# భావిశాస్త్రవేత్తలకు ఎదిగేందుకు అవకాశం

**వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఇస్రో**

**యువికా విజ్ఞాన్ కార్యక్రమం..విద్యార్థులకు సృజన వేదిక**

**9వతరగతి చదువుతున్న విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి**

**దరఖాస్తుకు ఏప్రిల్ 3 చివరితేదీ**

ప్రభాతవార్త-నల్లగొండ

అంతరిక్షం గురించి తెలుసుకోవాలనే ఆసక్తి అందిరిలోనూ ఉంటుంది. విద్యార్థిదశ నుంచే ప్రత్యేకశిక్షణ ఇచ్చి..వారి ఆలోచనలకు మెరుగులుదిద్దితే..భావి శాస్త్రవేత్తలుగా ఎదుగుతారు. ఈవిషయాన్ని గుర్తించిన ఇస్రో(అంతరిక్ష పరిశోధనా సంస్థ) ఓ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. అబ్దుల్ కలాం స్పూర్తితో యువ విజ్ఞాన్ కార్యక్రమం(యువికా) రూపొందించింది. అంతరిక్ష కేంద్రంలో జరిగే ప్రయోగాలు, పరిశోధనల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని నిర్ణయించింది. ఈమేరకు విద్యార్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఏప్రిల్ 3వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న 9వతరగతి విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు.

**మే 15 నుంచి 26వరకు శిక్షణ..**

ఎంపికైన విద్యార్థులకు శిక్షణ కాలంలో బస, భోజనంతోపాటు రవాణా చార్జీలు అందజేస్తారు. మే 15 నుంచి 26వ తేదీ వరకు శిక్షణ ఉంటుంది. ఎంపికైన విద్యార్థులతోపాటు కుటుంబ సభ్యుల్లో ఒకరు అంతరిక్ష కేంద్రాలకు చేరుకునేందుకు అవకాశం కల్పిస్తారు. ఇస్రోకు చెందిన అహ్మదాబాద్, బెంగళూరు, షిల్లాంగ్, తిరువనంతపురం, శ్రీహరికోట, హైదరాబాద్ కేంద్రాల్లో శిబిరాలు నిర్వహిస్తారు. శిక్షణ అనంతరం సతీష్ ధావన్ అంతరిక్ష కేంద్రంలో ప్రముఖ శాస్త్రవేత్తలతో ముఖాముఖి, చర్చా వేదికలు, ప్రయోగశాల సందర్శన, సమావేశాల్లో పాల్గొనేందుకు అవకాశం ఉంటుంది. అంతరిక్షశాస్త్రం, రాకెట్ ప్రయోగాలకు సంబంధించిన అంశాలపై ప్రాథమిక అవగాహన కల్పిస్తారు.

**నాలుగు దశల్లో దరఖాస్తు విధానం..**

ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు విధానం నాలుగు దశల్లో పూర్తి చేయాల్సి ఉంటుంది. డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.ఇస్రో, గౌ.ఇన్ వెబ్‌సైట్‌లో యువికా అప్లికేషన్ ఎంచుకుని, ఈమెయిల్ ఐడీతో లాగిన్ అవ్వాలి. నమోదు చేసిన 48గంటల్లో ఇ స్రో ఏర్పాటు చేసే ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనాలి. తర్వాత విద్యార్థి పూర్తి వివరాలు పొందుపర్చాల్సి ఉంటుంది. 8వతరగతిలో 60శాతం మార్కుల ప్రతిభచూపి ఉండాలి. గ్రామీణ ప్రాంత విద్యార్థులు 15శాతం ప్రతిభ చూపాలి. జిల్లా స్థాయి వ్యాసరచన, ఉపన్యాస, క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన ధ్రువపత్రాలు అప్‌లోడ్ చేయాలి. దరఖాస్తులను పరిశీలించి ఏప్రిల్ 20న అర్హుల జాబితా ప్రకటిస్తారు. ఎన్‌సిసి, స్కౌట్‌లో సభ్యత్వం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

# భాదితులకు న్యాయం కలిగేలా భరోసా కల్పించాలి: ఎస్పీ

కనగల్, మార్చి 31 ప్రభాతవార్త

భాదితులకు న్యాయం కలిగేలా పోలీసులు భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ కె. అపూర్వరావు పేర్కొన్నారు. శుక్రవారం నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని కనగల్ పోలీస్ స్టేషన్‌ను ఆమె సందర్శించి సిబ్బంది పనితీరు గురించి తెలుసుకుని రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై వెంటనే స్పందిస్తూ భాదితులకు సత్వర న్యాయం జరిగే విధంగా భరోసా కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని క్రైమ్ రేటును మరింత తగ్గించే దిశకు కృషి చేయాలన్నారు. కేసులను త్వరితగతిన పూర్తి చేసి భాదితులకు తగు న్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. దొంగతనాలు జరగకుండా పగలు, రాత్రి పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. సొసైటీ ఫర్ పబ్లిక్ సేఫ్టీలో భాగంగా ప్రతి గ్రామంలో ప్రధాన కూడళ్ళ, కాలనీలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వాహకులకు అవగాహన పెంచాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన పెంచాలని, ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఆదేశించారు.



ప్రమాదాల నివారణకు ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహించాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అక్రమ గంజాయి, పీడీఎస్ బియ్యం, జూదం లాంటి కార్యకలాపాలపై అనునిత్యం నిఘా ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు నిర్వహించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాధుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి భాదితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పనిచేయాలని, సామాన్యుడు పోలీస్ స్టేషన్‌కు వస్తే న్యాయం జరుగుతుందనే నమ్మకం, భరోసా కల్పించాలన్నారు. ఆమె వెంట డిఎస్పీ నరసింహారెడ్డి, చండూరు సీఐ అశోక్‌రెడ్డి, ఎస్ఐ నగేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# దేశానికే తెలంగాణ రాష్ట్రం దిక్సూచి

**-దేశంలో ఎక్కడా లేనన్ని పథకాలు తెలంగాణలోనే..**

**-రాష్ట విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి**

**-బీఆర్ఎస్ పార్టీలో భారీ చేరికలు**

మోత్కూరు, ప్రభాతవార్త :

దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్, కేటిఆర్ నాయకత్వాన బీఆర్ఎస్ పార్టీ చేపడుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మోత్కూరు మండల కేంద్రంలో తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ అధ్యక్షతన భారీ ఎత్తున ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా మంత్రి జగదీశ్వర్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్, తెలంగాణ ఆయిల్‌ఫెడ్ చైర్మన్, యాదాద్రి భువనగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, మోత్కూరు చెరువు కట్ట నుండి సమావేశం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి జగదీశ్వర్‌రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ సభ్యులు, మహిళలు బతుకమ్మలతో, బోనాలతో, కోలాటాలు డప్పు దరువుల సందడితో, పార్టీ శ్రేణులు భారీ ర్యాలీ నిర్వహించడంతో పాటు గులాబీ మయంగా మోత్కూరు మండలం మారింది. అదేవిధంగా



మోత్కూరు మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రం లక్ష్మీనరసింహారెడ్డి, కౌన్సిలర్ గుర్రం కవిత, అశోక్‌రెడ్డి, రామనర్సయ్య, కళ్ళెం నరసయ్య, మన్నె మల్లయ్య, దశరథ, రమేష్, మణిలతో పాటు పలువురు నాయకులు బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యే గాధరి కిషోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, మున్సిపల్ చైర్పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, ఎంపీపీ రచ్చ కల్పన లక్ష్మీనరసింహారెడ్డి, జడ్పీటీసీ గోరపల్లి శారదసంతోష్‌రెడ్డి, రైతు బంధు మండల కో.ఆర్డినేటర్లు



మేఘారెడ్డి, సోంమల్లు, మండల పార్టీ అధ్యక్షుడు రమేష్, పట్టణ అధ్యక్షుడు కళ్యాణచక్రవర్తి, మలిదశ ఉద్యమ తొలి అమరుడు శ్రీకాంత్‌చారి తల్లి కాసోజు శంకరమ్మ, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ప్రకాష్‌రాయుడు, ధర్మేంధర్‌రెడ్డి, సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు నాగయ్య, వైస్ ఎంపీపీ లక్ష్మీ, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటయ్య, నాయకులు జంగ శ్రీను, మర్రి అనిల్, దబ్బేటి శైలజ, మల్ల మనిత, అనురాధ, కట్ట ఇంద్రజ్యోతి, గ్రామసర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హత ఉన్న అందరికి పోడు పట్టాలు అందజేస్తాం

**- జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి**

మిర్యాలగూడ క్రైం, మార్చి 31 ప్రభాతవార్త



కబ్జాలో ఉన్న రైతుల అర్హతలను పరిశీలించి..పోడు పట్టాలను అందజేస్తామని జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మండలపరిషత్ కార్యాలయంలోని రైతువేదికలో పోడు భూములపై రెవిన్యూ, పంచాయతీ, ఫారెస్ట్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అర్హులందరికి పోడు పట్టాలు ఇవ్వాలని, డివిజన్ వ్యాప్తంగా 12337 దరఖాస్తులు రాగా ఫారెస్ట్ రిజర్వేషన్ కమిటి 8000 దరఖాస్తులను తిరస్కరించిందన్నారు. అలాగే 845 దరఖాస్తులను డివిజన్ స్థాయిలో తిరస్కరణకు గురయ్యాయన్నారు. 1213 మందిని అభ్యర్థులుగా గుర్తించినట్లు తెలిపారు. అయితే తిరస్కరణకు గురైన దరఖాస్తులను మళ్లీ విచారణ జరిపి అర్హులు ఉంటే పోడు పట్టాలు అందిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఆర్డీఓ జయచంద్రారెడ్డి , డీఎఓ రాధ, ఎఫ్ఆర్ఓ ఆనంద్‌రెడ్డి , ఎటిడిబ్ల్యూఓ వెంకటయ్య, డిఐ బాలాజీనాయక్, తహశీల్దార్లు అనిల్‌కుమార్, గణేష్, కెసి ప్రమీల, రఘు, ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, అలివేలుమంగమ్మ, ఆర్ఐలు శ్యామ్, రామకృష్ణ

# రైతు వారీగా పంట నష్టం వివరాలు అంచనా వేసి సమగ్ర నివేదిక రూపొందించాలి:

**కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి**



ప్రభాతవార్త ప్రతినిధి, నల్లగొండ:

ఇటీవల అకాల వర్షాలు, వడగళ్ళవాన, ఈదురు గాలులతో జిల్లాలో జరిగిన పంట నష్టంపై ప్రాథమిక నివేదికననుసరించి రైతు వారీగా పంట నష్టం వివరాలు అంచనా వేసి సమగ్ర నివేదిక రూపొందించాలని అధికారులను జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో వ్యవసాయ, ఉద్యానశాఖ, రెవెన్యూ అధికారులతో ప్రత్యేక జిల్లా కలెక్టర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నష్టం వివరాలపై ప్రభుత్వమార్గదర్శకాల మేరకు ఎక్కువ నష్టం జరిగినప్పుడు పంటనష్టం వివరాలు సేకరించడం జరుగుతుందని, పంట సాగు విస్తీర్ణంలో ఉత్పత్తిలో 33శాతం కంటె ఎక్కువ పంటనష్టం సంభవించిన వివరాలు క్షేత్రస్థాయిలో రైతు వారీగా, కౌలు రైతు వివరాలతో సమగ్ర నివేదిక సమర్పించాలని ఆయన సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులను కోరారు. మండలాలలో సర్వే చేస్తున్నప్పుడు తహశీల్దార్లు సహకరించాలని ఆయన తెలిపారు. పంట నష్టం నివేదిక ప్రభుత్వానికి నష్ట పరిహారంకు మంజూరుకు పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ సుచరిత, జిల్లా ఉద్యానశాఖ అధికారిణి సంగీతలక్ష్మి, వ్యవసాయశాఖ ఏ.డి. హుస్సేన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.